నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 17, మే 2023 | 16 పేజీలు




## నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలి: మంత్రి నిరంజన్‌రెడ్డి



16లో...



# ప్రమాదాలకు అడ్డాగా గరిడేపల్లి

- 20రోజులలో ముగ్గురిని బలి తీసుకున్న రోడ్డు ప్రమాదాలు
- వేగ నియంత్రణే... ప్రమాదాలకు అడ్డుకట్ట....?

వివరాలు 2 లో..

గరిడేపల్లి ప్రభాతవార్త : రోడ్లు బాగా వేశారు... వెడల్పుగా వేశారు... ఎక్కడకు వెళ్లినా త్వరగా గమ్యం చేరుకోవచ్చనుకున్నారు... వాహనదారులంతా సంతోషపడ్డారు.. బాగా వేసిన రోడ్లపై పొంచి ఉన్న ప్రమాదాలను గుర్తించలేకపోతున్నారు.. కొత్తగా వేసిన రోడ్లతో వాహనాల వేగం పెరిగింది... గ్రామాల శివారు నుంచి అంతటా నాలుగులేన్ల దారినివేయటంతో వాహనాల వేగం పెరిగిందే తప్ప తగ్గటంలేదు.. మొన్నటి దాకా డబుల్‌రోడ్డు ఇప్పుడు నాలుగులేన్ల రోడ్డు పల్లెటూరి జనం...రోడ్ల నిబంధనలు తెలియవు.. ఒకదానికి ఒకటి తోడై.....ప్రమాదాలకు అడ్డగా మండల కేంద్రమైన గరిడేపల్లి మారింది. 20రోజుల వ్యవధిలో ముగ్గురు వ్యక్తులు రోడ్డు ప్రమాదంలో



- పంటల అధిక దిగుబడి సాధనకు దోహదం
- మూడేళ్లుగా భూసార పరీక్షలకు నోచని వైనం
- ప్రభుత్వ ఆదేశాలకై ఎదురుచూపులు

# భూసార పరీక్షలకు వేళాయే!

నడిగూడెం, ప్రభాతవార్త : అన్నదాత సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటారు. రైతన్న కంట కన్నీరు మంచిది కాదంటారు. వరి పంట పండించడంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని చెబుతుంటారు. రైతుల కష్టం, కృషి వెలకట్టలేనిదని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తారు. మూడు పూటలా పుష్కలంగా తింటున్నామంటే అందుకు అన్నదాతే కారణమంటారు. ఒక వైపు రైతులపై ప్రేమ ఒలకబోస్తూ మరో వైపు సబ్సిడీలు ఎత్తివేశారు. విత్తనాలు, వ్యవసాయ యంత్ర పరికరాలపై ఇచ్చే సబ్సిడీలకు మంగళం పాడారు. ఈ ఏడాది యాసంగి సీజన్‌లో రైతన్న ఎదుర్కొన్న సమస్యలు చెప్పనలవి కాదు. అకాల వర్షాలు, వడగండ్లు, ఈదురుగాలులకు వరి పైర్లు దెబ్బతినగా మరో వైపు తడిసిన ధాన్యం కొనుగోలు చేయక ధాన్యం కొనుగోళ్లలో 2లో...




- లబ్ధిదారులకు ఈ నెల ఇంకా అందని రేషన్ బియ్యం
- రేషన్‌పైనే ఆధారపడిన కుటుంబాలకు ఇబ్బందులు

## సకాలంలో రేషన్ అందక

# పేదలు పస్తులు

చిట్యాల రూరల్, ప్రభాతవార్త : పౌరసరఫరాల శాఖ ఉదాసీన వైఖరి పేదలు పస్తులు ఉండేలా చేస్తుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఇచ్చే రేషన్ సరుకుల తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతుంది. ప్రతి నెలా 1వ తేదీ నుండి డీలర్లు పంపిణీ చేయాల్సిన బియ్యం 16వ తేదీ దాటినా పంపిణీ చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు ఆవేదన 2లో...

## అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా

# ముఠా అరెస్టు

- 5గురు నిందితులు, ఒక మహిళా నిందితురాలు అరెస్టు
- రూ. 10లక్షల విలువైన 103 కేజీల గంజాయి, 5సెల్‌ఫోన్‌లు స్వాధీనం
- జిల్లా ఎస్.పి. కె. అపూర్వరావు



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర గంజాయి ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుండి రూ. 10లక్షల విలువైన గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి కె. అపూర్వరావు తెలిపారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పూర్తి వివరాలు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మాదకద్రవ్యాల నిర్మూలలో భాగంగా రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలనే 2లో...

# ప్రమాదాలకు అడ్డాగా గరిడేపల్లి



గరిడేపల్లిలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

పడ్డారు. మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. చనిపోయిన ముగ్గురు కూడా గరిడేపల్లికి చెందినవారు కావటంతో గ్రామస్తులు రోడ్డు దాటాలంటే జంకుతున్నారు. గత నెల 27న జల్లా వెంకటేశ్వర్లు రోడ్డు దాటుతుండగా పోలీస్‌స్టేషన్ ఎదుట జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయాడు. ఈనెల 14న పోలీస్‌స్టేషన్ వద్దనే దాసోజు అంజయ్యచారి బస్సు దిగి రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొని చనిపోయాడు. ఈనెల 15న గరిడేపల్లిలోని అబ్బిరెడ్డిగూడెం క్రాస్‌రో డ్డు వద్ద వాహనం డీకొని షేక్ సైదులు చనిపోయాడు.వరుస రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకోవడంతో జనం రోడ్డుమీదకు రావాలంటేనే భయపడు తున్నారు. జనం రోడ్డు దాటేటప్పుడు కనీస జా గ్రత్తలు తీసుకోకపోవటం వాహనాలు విపరీతమైన వేగంతో వస్తుండటం రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఈప్రమాదాల్లో కొంతమంది చనిపోతుండగా.....మరికొంతమంది వికలాంగులుగా మారి నరకయాతన అనుభవిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో అందరు స్పందిస్తున్నారు...ఇలా జరిగిందేమిటి ఎవరు పట్టించుకోరా.... ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోరేమిటి అని ప్రశ్నలు కురిపిస్తారు....కొందరు మరో ముందడుగువేసి అధికారులను, ప్రజాప్రతినిధులను విమర్శిస్తారు...అంతే....తెల్లారితే సరి యదారాజా...తదాప్రజా...అన్న సామెతను గుర్తుచేస్తారు. ఎవరి పనుల్లో వారుంటారు...జరిగిన ప్రమాదాన్ని మరిచిపోతా రు...కాని ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి జరిగే అన్యాయం ఎవరు తీర్చలేనిది. జరిగే ప్రమాదాలను ఆపలేకపోయినప్పటికి కొన్ని జాగ్రత్తలతో నియంత్రణ చేసే అవకాశం ఉంటుంది.... కాని పట్టించుకునే వారేరి....? ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు వస్తారు కేసు చేస్తారు...చూసిన వాళ్లంతా సోషల్ మీడియాలో రచ్చ రచ్చ చేస్తారు....ప్రమాదానికి కారణమైన వాహన యజమాని మాకు ఫుల్ ఇన్సురెన్స్ ఉంది...కేసుకు వెళ్తాం ఇన్సురెన్స్ వస్తుందంటు చేతులు దులుపుకుంటారు.. ఏప్రమాదం జరిగినా ఇదే తంతు....ఈతతంగమంతా ఇలా రోజు జరుగుతున్నా ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టరు....తూతూ మంత్రంగా నామమాత్రంగా రెం డు మూడురోజులు హడావడి చేస్తారు....అందరు మరిచిపోతారు....కాని ఇంత జరుగుతున్నా ప్రమాదాలు జరగకుండా శాశ్వతమైన మార్గాలు చేపట్టే ఆలోచన చేయరు...నివారించే మార్గాలు ఎదురుగా కనిపించినా వాటిని అమలుచేయరు... కొత్త వాటిని అన్వేషించరు....మరి ఎలా ఆపాలి ఈప్రమాదాలను...అంటే సరైన సమాధానం దొరికే పరిస్థితిలేదు....నిన్న.....బోసు....నేడు....వాసు.....రేపు మరో బాసు ఇలా రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా....? ఇప్పటి కైనా కాస్తంత కళ్లు తెరిచి ప్రజాప్రతినిధులు,,,,అధికారులతో పాటు ప్రజలు కూడ సరైన జాగ్రత్తలు తీసుకుంటే కొంతమేరకు ప్రమాదాలను అరికట్టే అవకాశం ఉంటుంది. గరిడేపల్లిలో మరో ప్రమాదం జరగకముందే అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిద్దాం...

## స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలి :

వరుస ప్రమాదాలతో భయపడుతున్న గరిడేపల్లి జనం కోదాడు,



ప్రమాదాలకు నిలయమైన గరిడేపల్లి నాలుగులేన్ల రహదారి ఇదే

మిర్యాలగూడ ప్రధాన రహదారిపై స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. 20రోజుల వ్యవధిలో గరిడేపల్లికి చెందిన ముగ్గురు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలను పోగొట్టుకోవటాన్ని స్థానిక ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

## ఈప్రమాదాలపై గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి ప్రభాతవార్తతో మాట్లాడుతు



గరిడేపల్లి ఎస్ఐ వెంకటరెడ్డి

తాను వచ్చి బాధ్యతలు తీసుకుని వారంరోజుల అయ్యిందని, గరిడేపల్లిలో ఇటివల వరుస ప్రమాదాలు జరగతున్న మాట వాస్తవేమనని తెలిపారు. ప్రమాదాల నివారణకోసం తమ పరిధిలో ఉన్న మేరకు అవములంచేనస్తున్నట్ల తెలిపారు. హైవే నిబంధనల ప్రకారం స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసే అవకాశం లేదన్నారు. ప్రమాదాలను అరికట్టే భాగంలోనే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపడుతున్నామని, వాహనాలను, వాహా నదారులను చెక్ చేస్తున్నామని తెలిపారు. దీంతోపాటు పశువులు ఉన్న యజమానులకు కౌన్సిలింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలకు అవగా హన కల్పించేందుకు సమావేశాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకోసం అందరి సహకారంతో రోడ్డుపై బారికేడ్‌లను ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా రోడ్డు దాటే సమయంలో, యువకులు, పెద్దలు టూవీలర్ నడిపే సమయంలో కనీస జాగ్రత్తలు తీసుకోవాలని ఇరువై పుల దూరం నుంచి వచ్చే వాహనాలను గమనించాలని ఆయన సూచించారు. వాహనదారులంతా విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడి పి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని కోరారు. త్వరతిగతిన ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెడతామని ఆయన తెలిపారు.

# అంతర్ రాష్ట్ర గంజాయి రవాణా ముఠా అరెస్టు




లక్ష్యంగా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి నిరంతర నిఘాలో భాగంగా టాస్క్‌ఫోర్స్ బృంధం, కేతేపల్లి పోలీసులు విశ్వసనీయ సమాచారంతో మంగళవారం తెల్లవారుజామున కేతేపల్లి పిఎస్ పరిధిలోని ఎన్‌హెచ్ 65 కొర్లపహాడ్ టోల్‌గేట్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసులను చూసి కొద్ది దూరంలో బస్సుని ఆపి పారిపోయేందుకు యత్నించగా వారిని పట్టుకొని తనిఖీ చేయడం జరిగిందన్నారు. గంజాయి రవాణా చేస్తున్న వారిలో ఒడిస్సా స్టేట్ మాల్కంగిరి జిల్లా పోడియాకు చెందిన సెంట్రింగ్ వర్కర్ అశోక్ తారప్దర్, అదే ప్రాంతానికి చెందిన స్టూడెంట్ అబిజిత్ తారప్దర్, సెంట్రింగ్ వర్కర్ ఫణి తారప్దర్, మధ్యప్రదేశ్ స్టేట్ శాజాపూర్ జిల్లా అగర్‌మాల్వా మండలం లక్ష్మికేదాకు చెందిన జీవన్ సింగ్ యాదవ్, ఒరిస్సా రాష్ట్రం కలిమెల బాసన్నపల్లికి చెందిన సెంట్రింగ్ వర్కర్ ధనుంజయ బిశ్వాస్, అదే ప్రాంతానికి చెందిన శిఖా భిశ్వాస్‌లను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. ఒరిస్సాకు చెందిన వినయ్, హైద్రాబాద్‌కు చెందిన వివేక్లు పరారీలో ఉన్నారని వివరించారు. నిందితుల వద్ద ఉన్న బ్యాగులో సుమారు రూ. 10లక్షల విలువైన 43 గంజాయి ప్యాకెట్లు (103కిలోల) గంజాయిని స్వాదీనం చేసుకొని వీరిని అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. ఒరిస్సా నుండి హైద్రాబాద్‌కి వెళ్తున్న ప్రైవేట్ బస్సులో ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాంగిరి నుండి గంజాయిని హైద్రాబాద్‌కు తరలిస్తున్నామని ఒరిస్సా స్టేట్ మాల్కంగిరికి చెందిన గంజాయి వ్యాపారం చేసే వినయ్ ద్వారా గంజాయిని హైద్రాబాద్‌లో వినయ్‌కి తెలిసిన వ్యక్తి వివేక్‌కు సరఫరా చేయుటకు వెళ్తున్నామని చెప్పారన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 10లక్షలతో పాటు ప్రయాణ ఖర్చులు కూడా ఇస్తారని తెలిపారు. అదే విధంగా జీవన్ సింగ్ కూడా మాల్కంగిరిలోనే గంజాయిని కొని ఇదే బస్సులో గంజాయిని హైద్రాబాద్‌కి అక్కడి నుండి మధ్యప్రదేశ్‌కు తీసుకెళ్ళి చిన్ని చిన్న ప్యాకెట్లు చేసి అక్కడ తెలిసిన వారికి ఎక్కువ లాభానికి అమ్ముకుంటాడని చెప్పగా వీరి వద్ద నుండి సుమారు రూ. 10లక్షల విలువైన గంజాయితో పాటు 5 సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని నిందితులను రిమాండ్‌కు పంపించామన్నారు. కేసులో నల్లగొండ డిఎస్పి నర్సింహారెడ్డి పర్యవేక్షణలో చేధించిన శాలిగౌరారం సిఐ రాఘవరావు, కేతేపల్లి ఎస్ఐ అనిల్ రెడ్డి, సిబ్బంది అంజద్, నాగేశ్వర్‌రావు, కిశోర్, సురేష్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని అభినందించారు.

# భూసార పరీక్షలకు వేళాయే!

మొదటి పేజీ తరువాయి

తరుగు తీయడం వంటి సమస్యలు రైతులను వెంబడించాయి. అయినప్పటికీ అన్నీ దిగమింగుకుని అన్నదాత పోరు సాగించారు. కొంత మేరకు ఉపశమనం పొందారు. ఈ నేపథ్యంలో రైతులకు ప్రయోజనం చేకూర్చే భూసార పరీక్షల నిర్వహణకు సమయం ఆసన్నమైనప్పటికీ నేటికీ భూసార పరీక్షలు ప్రారంభించకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత మూడేళ్లుగా ఈ పరీక్షలు వ్యవసాయశాఖ అధికారులు చేయడం లేదు. నాలుగవ సంవత్సరం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం, ఉన్నతాధికారుల నుండి ఎలాంటి ఆదేశాలు అందలేదని మండల వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో మే మాసంలో భూసార పరీక్షలు నిర్వహించే వారు. వేసవిలో పంటల సాగు చేయనందున భూసార పరీక్షలు చేయడానికి అనువుగా ఉంటుంది. ఈ పరీక్షల వలన రైతులకు ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు. భూసార పరీక్షలు పంటల దిగుబడి సాధనలో ప్రధాన పాత్ర వహిస్తాయి. నేలలో పోషకాల శాతం తెలుసుకోవచ్చు. రైతులు ఎరువులను ఇష్టానుసారంగా వినియోగించకుండా ఏ మోతాదులో వాడాలో తెలుసుకోవాలంటే భూసార పరీక్షలు అవసరం. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి కిట్‌లు కూడా నిరుపయోగంగా ఉన్నాయి. భూమి నిస్సారం కాకుండా ఉండాలన్నా పెట్టుబడి తగ్గాలన్నా భూసార పరీక్షలు అత్యంత కీలకం. ఈ క్రమంలో అదును దాటుతున్నా అధికారులు పరీక్షలను ప్రారంభించకపోవడం శోచనీయమంటున్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది ఎప్పుడైనా మే నెలలో గ్రామాల్లో మట్టి నమూనాలను సేకరించి కేటాయించిన సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్‌కు పంపుతారు. పరీక్షల అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. సదరు ఫలితాల ఆధారంగా రైతులు ఏ ఏ పంటలు సాగు చేయాలి, ఏ మోతాదుల్లో మందులు వాడాలో వ్యవసాయశాఖ అధికారులు చెప్పేవారు. అయితే కిట్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ రసాయనాలు (కెమికల్స్) లేకపోవడంతో భూసార పరీక్షలు నిర్వహించలేని పరిస్థితి ఏర్పడింది. కనీసం రసాయనాలైనా సరఫరా చేస్తే అధికారులు ఏదో ఒక విధంగా రైతు వేదికల్లో పరీక్షలు నిర్వహించే అవకాశం ఉంటుంది. భూసార పరీక్షల నిర్వహణకు ప్రభుత్వం బడ్జెట్ మంజూరు చేస్తుంది. సాయిల్ టెస్టింగ్ ల్యాబ్స్ కేటాయిస్తారు. ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు ప్రారంభించక పోవడంతో ఈ సంవత్సరం కూడా భూసార పరీక్షలు చేయడం కష్టమే అంటున్నారు రైతులు. నీరు ఉండే ప్రదేశాలు, ముంపు ప్రాంతాలు, పెంట కుప్పలు తదితర చోట్ల మట్టి నమూనాలు తీయరు. ఒక ఎకరం పొలంలో ఒక నమూనా తీయాలి. పొలంలో 8-10 చోట్ల మట్టిని సేకరించాలి. 500 గ్రాముల మట్టి నమూనాలను సేకరించాల్సి ఉంటుంది. నేలల సమస్యలు తెలుసుకోవడానికి, ఎరువుల ఖర్చు తగ్గించడానికి, సేంద్రీయ ఎరువులను వినియోగించి నాణ్యమైన పంటలు పండించేందుకు తోడ్పడే భూసార పరీక్షలు నేటికీ ప్రారంభించకపోవడం పట్ల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పేదలు పస్తులు

మొదటి పేజీ తరువాయి

వ్యక్తం చేస్తున్నారు. కానీ ఈ నెల ఇంత వరకు రేషన్ దుకాణాలకు అధికారులు బియ్యమే సరఫరా చేయలేదు. ఇప్పటికీ రేషన్ బియ్యం రాకపోవడంతో వాటిపైనే ఆధారపడి జీవిస్తున్న పలు పేద కుటుంబాలు అర్ధాకలితో అలమటిస్తున్నాయి. నెలలో సగానికి పైగా రోజులు గడిచినా పౌరసరఫరాల గోదాము నుండి బియ్యం రేషన్ దుకాణాలకు చేరకపోవడంతో అసలు ఈ నెల రేషన్ వస్తుందా లేక పస్తులుండాలా అని పలువురు లబ్దిదారులు వాపోతున్నారు.

## లబ్దిదారుల నిరీక్షణ:

చిట్యాల మండలంలో మొత్తం 18 గ్రామపంచాయితీలు, పురపాలక సంఘం పరిధిలో మొత్తం 30 చౌకధరల దుకాణాలున్నాయి. వాటి పరిధిలో 16,383 కార్డులు ఉన్నాయి. ఇందులో ఆహార భద్రతా కార్డులు 15,368, అంత్యోదయ కార్డులు 1006, అన్నపూర్ణ కార్డులు 9 ఉన్నాయి. ఆయా కార్డుల వినియోగదారులు సుమారు 51,088 మంది లబ్ది పొందుతున్నారు. వీటి ఆధారంగానే రేషన్ దుకాణాలకు బియ్యం కేటాయిస్తున్నారు. ఈ పోస్ యంత్రాల ద్వారా వీటిని పంపిణీ చేస్తున్నారు. ప్రతి నెలాఖరులోపు పంపిణీ చేసిన డీలర్లు వచ్చే నెలకు సంబంధించి డీడీలు చెల్లిస్తారు. ప్రతి నెలా 4వ తేదీ లోగా రేషన్ దుకాణాలకు బియ్యం తరలించాలి. మరుసటి రోజు నుండి లబ్దిదారులకు పంపిణీ చేస్తుంటారు. కానీ ఈ నెల 16 వరకు కూడా రేషన్ దుకాణాలకు బియ్యం సరఫరా చేయలేదు. లబ్దిదారులు ప్రతి రోజు డీలర్ల వద్దకు వెళ్లి నిరాశతో తిరిగి వెళ్తున్నారు. త్వరగా అందించి ఆకలి తీర్చాలని పేదలు కోరుతున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

*నాగార్జునసాగర్, మే 16, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ ప్రభుత్వ కమల నెహ్రూ ఆసుపత్రిని ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ మంగళవారం అకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పలకరించి అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అస్పత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది రికార్డులను ఓపి సేవల రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగైనాయి అని అన్నారు. ఇంతకు ముందుగా నందికొండ మున్సిపాలిటీలోని కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 60ఏళ్ళలో ఎవరు చేయలేని సొంతింటి కలను కేసీఆర్ నిజం చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,



నందికొండ మున్సిపల్ చైర్మన్ అనూష శరత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కర్ణ బ్రహ్మానందరెడ్డి, రాంబాబు, వైస్ చైర్మన్ బిన్నీ, రమేష్జీ, మంగ్తానాయక్, ఇర్ల రామకృష్ణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*గుర్రంపోడ్, మే 16, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండలంలోని చామ్లేడు, కొప్పోలు, గుర్రంపోడ్ గ్రామాలలో ప్రముఖ వ్యాపారవేత్త, స్థానిక నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బుసిరెడ్డి పాండురంగా రెడ్డి పర్యటించి పలు దేవాలయాల నిర్మాణానికి విరాళాలు అందజేశారు. చామ్లేడు గ్రామంలో శివాలయం, కొప్పోలు గ్రామంలో రామాలయం మరియు గుర్రంపోడ్ గ్రామంలో వెంకటేశ్వరాలయ నిర్మాణాలకు ఒక్కో దేవాలయానికి రూ. 1,05,116లు చొప్పున విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ అభివృద్ధిలో పాలుపంచుకోవడం సంతృప్తిగా వుందని, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడు వుంటాయని తెలిపారు.



పాండురంగారెడ్డి ఆలయ నిర్మాణాలకు విరాళాలు అందించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలతోపాటు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టుపై ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆత్మపరిశీలన చేసుకోవాలి: దైద రవీందర్

*నకిరేకల్, మే 16, ప్రభాతవార్త:*

పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫ్లోరైడ్ సమస్యతో మంచినీరు లేక, సాగునీరు లేక అల్లాడుతున్న నల్లగొండ జిల్లా ప్రజల కోసం నార్కట్‌పల్లి మండలం బ్రాహ్మణవెల్లెంల గ్రామ పరిధిలో ఎత్తిపోతల పథకం నిర్మించాలని అప్పటి ముఖ్యమంత్రి కీర్తిశేషులు వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డిని ఒప్పించి ఆగస్టు 2007లో అప్పటి ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేత శంకుస్థాపన చేయించింది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కదా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆత్మపరిశీన చేసుకోవాలి ఫ్లోరైడ్ మహమ్మారితో బాద పడుతున్న చిట్యాల, మునుగోడు, నార్కట్‌పల్లి, రామన్నపేట, శాలిగౌరారం, కట్టంగూర్ మండలాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు 107 గ్రామాలకు త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు మొదలు పెట్టింది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాదా చిరుమర్తి లింగయ్య ఆత్మీపరిశీలన చేసుకోవాలన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికే 80శాతం పనులు పూర్తి చేయించింది కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అని కానీ తెలంగాణ ఏర్పడ్డాక ఈ ప్రాజెక్టు మిగిలిన 20శాతం పనులు పూర్తి చేయటానికి 9 సంవత్సరాలు టైమ్ తీసుకోవటానికి కారణం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేరు ప్రతిష్టలు వస్తాయనే కావాలనే ఆలస్యం చేయటం, నిర్లక్ష్యం చేయడం అని అన్నారు. ఇప్పటి వరకు చేసిన భూసేకరణ మొత్తం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిఅని బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు లక్ష్యం లక్ష ఎకరాలకు సాగునీరు, 107 గ్రామాలకు మంచినీరు కదా



మరి లక్ష్యం నెరవేరిందా? లేదు కదా మరి ఎందుకు ఈ సంబరాలు బ్రాహ్మణవెల్లంల మోటార్ల ట్రయల్ రన్ చేయడం కాదు చిరుమర్తి లింగయ్య కాలువలు తవ్వి ఈ ప్రాజెక్టు ద్వారా సాగునీరు మంచినీరు అందించి అప్పుడు సంబరాలు చేసుకోండి అని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యపై విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ దైద స్వప్న, ఎండి యూసుఫ్, అబ్దుల్ మజీద్, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, చెనగోని రాజశేఖర్‌గౌడ్, వంటెపాక సతీష్, వంటెపాక నక్షత్, చెరుపల్లి సైదులు, పశుపతి, నల్లగొండ సాయి, నల్లగొండ మహేష్, మధు తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నర్సింగ్‌భట్లలో గాయత్రి మైనింగ్ అనుమతులు రద్దు చేయాలి

*నల్లగొండ టౌన్, మే 16 ప్రభాతవార్త*

మండల పరిధిలోని నర్సింగ్‌భట్ల గ్రామంలో అక్రమంగా పర్యావరణానికి వ్యతిరేకంగా గాయత్రి మైనింగ్‌కు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. మంగళవారం గాయత్రి మైనింగ్ ఇచ్చినటువంటి భూములను పరిశీలించి అక్కడ ధర్నా నిర్వహిస్తున్న రైతులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చటి పొలాల మధ్య మరొక పక్క రెండు గ్రామాలకు సాగు నీరు అందించే గంగాదేవి చెరువు పక్కన ఇలాంటి మైనింగ్‌కు పర్మిషన్ ఇస్తే ఆ చెరువు ధ్వంసం అవుతుందన్నారు. చెరువు మీద ఆధారపడ్డ మత్స్యకార్మికులు వీధి పాలవుతారన్నారు. అదే విధంగా దీని పక్కన రెండు పంటలు పండే సారవంతమైన నేలలు వ్యవసాయం ఉన్నది. మైనింగ్ అధికారులు గాయత్రి కంపెనీకి అమ్ముడుపోయి తప్పుడు బ్లాక్ రాక్ మైనింగ్ అనుమతులు ఇవ్వడం దారుణమన్నారు. జిల్లాలో సహజ వనరులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి. ఈ ప్రాంతమంతా నెమలితో పురాతన కట్టడాలతో ఉన్న ప్రాంతంలో మైనింగ్ నిబంధనలు సడలించుకుని గాయత్రి మైనింగ్ కంపెనీకి కనుసైగలో ఈ భూములు మైనింగ్‌కు ఇవ్వడం



జరిగిందని, దీనిని రద్దు చేయాలని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆందోళన నిర్వహిస్తున్నా ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా మొండిగా ప్రభుత్వం గాయత్రి కంపెనీకి అనుమతులు ఇవ్వడం వెంటనే రద్దు చేయాలని పర్యా వరణాన్ని కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస అధ్యక్షుడు ఎల్. శ్రావణ్‌కుమార్, బలుగూరి నర్సింహా, టి. వెంకటేశ్వర్లు, చామకూరి మహేష్, కాసార లింగ స్వామి, ముక్కామల యాదయ్య, మాజీ సర్పంచ్ పగడాల కాంతయ్య, మాదగోని సత్యనారాయణ, పెద్దగోని వెంకన్న, ముక్కామల శేఖర్, వార్డు మెంబర్ చామలకూర అశోక్, వి. ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పిఎఫ్ హెడ్ కానిస్టేబుల్‌కు సన్మానం

*నాగార్జునసాగర్, మే 16, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ ప్రధాన డ్యాంపై ఐదు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తు ఇటీవల బదిలీపై వెళ్తున్న పశుల ఆంజనేయులును మంగళవారం కృష్ణాస్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిఐ బీసన్న, ఎస్సై సురేష్ పాల్గొని శాలువాతో ఆంజనేయులును సన్మా నించారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు అలీబాబా, కార్యదర్శి తాజుద్దీన్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, లక్ష్మణ్, జీవి రామకృష్ణ, జావిద్‌పాషా, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలి: బిజెపి జిల్లా నాయకులు తాడోలు నరసింహచారి

*కేతేపల్లి, మే 16, ప్రభాతవార్త:*

పేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ చౌక ధరల దుకాణాల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం ఈనెల 15 రోజులు దాటి కావస్తున్న నేటికి పంపిణీ చేయకపోవడం వల్ల పేద ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకొని కనీసం పేదలు తినడానికైనా బియ్యం సకాలంలో పంపీణీ చేయకపోతే ఆపేదల జీవించే హక్కును కాలరాస్తున్నట్లేనని భారతీయ జనతా పార్టీ నాయకులు తాడోజు నరసింహచారి ఒక ప్రకనటలో ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేయాలని లేనట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పేదల పక్షాన ఆందోళన క్యాక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.

# అనంతగిరిలో డెంగీ వ్యాధి నివారణపై అవగాహన

*అనంతగిరి, మే 16 ప్రభాతవార్త*

అనంతగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో జాతీయ డెంగీ నివారణపై ఆరోగ్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగీ వ్యాధిని కలిగించే దోమ ఇంటి పరిసరాల్లో, వాడి పడేసిన పాత్రల్లో స్థావరం ఏర్పాటు చేసుకుని పగటి పూట కుడుతుందన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

*మునగాల, మే 16 ప్రభాతవార్త*



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే ఉపాధి కూలీలకు గత సంవత్సరం చేసిన పనికి వేతనాలు నేటికీ విడుదల కాలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తాడ్వాయి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి కూలీలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత సంవత్సరం పనిచేసిన వేతనాలు సుమారు రెండు నెలలకు సంబంధించిన వేతనాలు రాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరంలో కూడా నాలుగు వారాలు అవుతున్నా, పనులు వేగవంతంగా జరుగుతున్నా వేతనాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ఎండలో కూలీలు కష్టపడి పనిచేస్తున్నప్పటికీ వేతనాలు అందకపోవడం సరైంది కాదన్నారు. వేతనాలు సకాలంలో అందించడంలో, సౌకర్యాలు అమలు జరపడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైందని వారు విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకుని ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరె రామకృష్ణారెడ్డి, ఉపాధి హామీ మేట్‌లు నాగమ్మ, వెంకటమ్మ, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో భర్తనుకొట్టిన భార్య,భర్త మృతి

దేవరకొండ,16మే,(ప్రభాతవార్త):

భార్య ఆవేశం భర్త ప్రాణాలు తీసింది. వివరాల్లోకి వెళితే... దేవరకొండ మండలం ఎల్లారెడ్డిబావి గ్రామానికి చెందిన సువర్ణ(27) నల్లగొండ జిల్లా అనుముల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కప్పరి కోటేష్(28)తో 10 సంవత్సరాల క్రిత వివాహం జరిగింది. ఇరువురు దంపతులు ఎలాంటి గొడవలు లేకుండా బాగానే ఉంటున్నారు. కాగా ఏమైందోగాని ఈ నెల 14వ తేదీ ఆదివారంరోజు భార్య సువర్ణ భర్తతో గొడవపడి తన ఇద్దరు పిల్లలను తీసుకుని ఎల్లారెడ్డి బావిలోని తన పుట్టింటికి వచ్చింది. అదేరోజు సాయంత్రం భర్త కప్పరి కోటేష్ అక్క కుమారుడైన సింహాద్రి (17)ను తోడుగా తీసుకుని ఎల్లారెడ్డిబావి గ్రామానికి వచ్చి తన భార్య, పిల్లలను తనతో రమ్మని కోటేష్ కోరగా నీతో రాను అని భార్య సువర్ణ గొడవపడి అన్న కొండపల్లి గెలవయ్యతో కలిసి ఆవేశంలో భర్త



కోటేష్‌ను కర్రలతో తలపై బలంగా కొట్టడంతో రక్తస్రావం జరిగి అపాస్మరక స్థితిలోకి కోటేష్ వెళ్లడంతో అతనివెంట వచ్చిన అక్క కుమారుడు సింహాద్రి కోటేష్‌ను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అక్కడ డాక్టర్ కోటేష్ ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి వెంటనే నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లమని సూచించడంతో, సింహాద్రికి ఎం చేయాలో తెలియక తిరిగి ఎల్లారెడ్డిబావికి తీసుకువెళ్లడం జరిగింది. రాత్రి అక్కడే ఉండి మరుసటిరోజు సోమవారం 15వ తేదీ ఉదయం ఆటోలో నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా కోటేష్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.కోటేష్ అప్పటికే మృతి చెందాడని ఉస్మానియా డాక్టర్లు తెలిపారు. మృతుడు కోటేష్‌ను అతని భార్య సువర్ణ , ఆమె అన్న కొండపల్లి గెలువయ్య కర్రలతో కొట్టి చంపారని మృతుడు కోటేష్ బంధువులు దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హత్యకేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శంకర్ గౌడ్ వెల్లడించారు.

## క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం

..... ఎమ్మెల్యే రవీంద్రకుమార్

దేవరకొండ,16మే,(ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కృషి చేస్తోందని,క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సిఎం కప్ 2023 క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల్లో నైపుణ్యాలను వెలికి తీసేందుకే ఈ పోటీలను నిర్వహిస్తుందన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని జిల్లా , రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలన్నారు. ప్రతి క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రవీంద్రకుమార్ కోరారు. గ్రామాలలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. క్రీడల ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, ఎంపిపిలు నల్లగాసు జాన్



యాదవ్, వంగాల ప్రతాప్‌రెడ్డి, జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, పిఎసిఎస్ చైర్మన్ వెలుగురి వల్లపురెడ్డి, ఆర్‌డివో గోపిరామ్, స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి, ఎంపిడివో ఆర్‌కె.శర్మ, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ, కొర్ర రామ్‌సింగ్ , తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో గెలుపుకు కాంగ్రెస్ బిసిలకిచ్చిన హామిలే కారణం

.... చింతపల్లి శ్రీనివాస్ గౌడ్

దేవరకొండ,16మే,(ప్రభాతవార్త):



కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బిసి కుల గణన చేపడతామని , జనాభా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచుతామని,కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని రాయపూర్ కాంగ్రెస్ ప్లీనరీలో హామి ఇవ్వడంతోనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించిందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.మంగళవారం బిసి సంక్షేమ సంఘం దేవరకొండ డివిజన్ కమిటి ఆధ్వర్యంలో కర్ణాటక ఎన్నికల ఫలితాలపై పట్టణంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడి బిసినని చెప్పుకుంటూ బిసి రిజర్వేషన్లు పెంచకుండా రాజ్యాంగానికి వ్యతిరేకంగా అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు కల్పించడంతో కర్ణాటకలో బిజెపి ఘోర పరాజయం పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు లింగంపల్లి మధు,వార్డెన్ రవిగౌడ్, బిసి సంక్షేమ సంఘం డివిజన్ నాయకులు చొల్లేటి బాస్కరాచారి, సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మన కీర్తి అవార్డుల ప్రధానం

బీబీనగర్, మే 16 (ప్రభాతవార్త)



మన స్నేహం ఫౌండేషన్, తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సమాజంలో వివిధ వర్గాల్లో ప్రతిభ కనపర్చిన వారికి మంగళవారం రవీంద్ర భారతిలో జరిగిన మన కీర్తి అవార్డుల కార్యక్రమంలో బీబీనగర్ మండలానికి చెందిన ఆరుమూల్ల సుదర్శన్, యువజన సంఘాల నాయకులు గాండ్ల రవిలకు మన కీర్తి అవార్డులతో ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిధులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, దైవజ్ఞ శర్మ, వికలాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి, తెలంగాణ వికలాంగుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్, జిహెచ్ఎంసి అధ్యక్షులు బండ జగన్, జిల్లా అధ్యక్షులు కనకబోయిన నాగరాజు, మేడ్చెల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణ, మన స్నేహం ఫౌండర్ కావేరి తదితరులున్నారు.

## క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి

బీబీనగర్, మే 16 (ప్రభాతవార్త)



క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని అడిషనల్ కలెక్టర్ దీపక తివారీ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సిఎం కప్ క్రీడలను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీవాణి, ఎంఇఒ నాగవర్ధన్‌రెడ్డి, ఎస్ఐ యుగేందర్ తదితరులున్నారు. అనంతరం మన ఊరు మన బడి పనులను, ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని, పల్లెగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన సందర్శించారు.

## గ్రామీణ క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు దోహదం

చౌటుప్పల్, మే 16 (ప్రభాతవార్త



గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో దాగియుద్ద ప్రతిభను వెలికి తీసేందుకు సిఎం కప్ క్రీడా పోటీలు ఎంతగానో దోహదపడుతాయని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను మంగళవారం తంగడపల్లిలోని ముష్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు క్రీడా నైపుణ్యం, ప్రాధాన్యత తదితర అంశాలపై వారికి అవగాహన కల్పించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఎస్ఐ ప్రభాకర్, ఎంపిటిసి సురుగు రాజమ్మ, కౌన్సిలర్లు నాగరాజు, అరుణ్‌కుమార్, తాడూరి పరమేష్, బిఆర్ఎస్ నాయకులు, వ్యాయమ ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## దివ్యాంగులకు గిఫ్ట్-ఎ-స్మైల్ అందజేత

చౌటుప్పల్, మే 16 (ప్రభాతవార్త



రాష్ట్ర ఐటి, పురపాలక శాఖా మంత్రి కల్వకుంట్ల తారక రామారావు గిఫ్ట్-ఎ-స్మైల్‌లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారంకు చెందిన లందగిరి అంజయ్య చెందిన దివ్యాంగులైన కుమార్తెలు లందగిరి రేణుక, సంధ్యలకు సమకూర్చిన బ్యాటరీతో కూడిన మూడు చక్రాల మోటార్ సైకిల్‌ను మంగళవారం తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ఎస్.నాగేశ్వరావు, ఎంఆర్ఐ సుధాకర్‌రావు, కార్యాలయ సిబ్బంది ఎండి.అజాం తదితరులున్నారు.

## దేశంలో బిజెపి మతోన్మాదానికి రోజులు దగ్గర పడ్డాయి

చౌటుప్పల్, మే 16 (ప్రభాతవార్త



దేశంలో బిజెపి మతోన్మాదానికి రోజులు దగ్గర పడ్డాయని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. నేలపట్ల గ్రామంలో సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం పార్టీ కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే విధంగా మోడీ సర్కార్ కుట్ర పన్నుతుందని, కర్నాటక రాష్ట్ర ఎన్నికల్లో బిజెపి తీరును ప్రజలు ఎండగట్టారన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, గడ్డం వెంకటేశం, తడక మోహన్, ఎంపిటిసిలు తడక పారిజాత, వెంకటేశం, దబ్బటి బక్కయ్య, యనమాల సంజీవ, సప్పిడి రాంరెడ్డి, తడక రామాంజనేయులు, కృష్ణ, అశోక్, బత్తుల శంకర్, లలిత, అరుణ, బాయమ్మ, కవిత, మహేశ్వరీ, అండాలు, కాసుల పోచమ్మ, చంద్రశేఖర్, వేణు తదితరులున్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

చిట్యాల రూరల్, మే 16 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన గుంటోజు అంజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహాగౌడ్ మంగళవారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి దహన సంస్కారాల నిమిత్తం రూ. 5 వేలు నగదు ఆర్థిక సాయంగా ఆమె అందజేశారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ దేశబోయిన మల్లమ్మ పాపయ్య, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, దేవస్థాన మాజీ చైర్మన్ గోలి గణేష్, ఏనుగు పద్మారెడ్డి, అంతటి రాజు, కర్నాటి మల్లారెడ్డి, దేశబోయిన మల్లేష్, ఏనుగు సుధాకర్‌రెడ్డి, సుర్కంటి శంకర్‌రెడ్డి, అంశల శ్రావణ్, ఉమ్మెంతల శివ, గోలి నరేష్, రూపని అజిత్, ఆరూరి శివ, మిర్యాల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్‌కు శుభాకాంక్షలు తెలిపిన గౌడ నాయకులు

చిట్యాల రూరల్, మే 16 (ప్రభాతవార్త)



తెలంగాణ కల్లుగీత పారిశ్రామిక సహకార ఆర్థిక సంస్థ(టిటిసిఎఫ్‌సీ) చైర్మన్‌గా పల్లె రవికుమార్‌గౌడ్ ఇటీవల పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అఖిల భారత గౌడ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మిద్దెల మల్లేశంగౌడ్, గౌడ సంఘం నాయకులు బొడిగె అంజయ్యగౌడ్, గోపగోని లింగస్వామిగౌడ్‌లు మంగళవారం హైదరాబాద్‌లోని రవికుమార్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట అంతటి నరేష్‌గౌడ్ ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ


చిట్యాల, మే 16 (ప్రభాతవార్త)



పేద ప్రజల శ్రేయస్సు కోసమే బిఆర్ఎస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం స్థానిక బిఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 63 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, 34 మందికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మొత్తం రూ. 10 లక్షల విలువ చేసే చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిపి కొలను సునీత, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, ఉప్పల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, జిట్ట చంద్రకాంత్, గ్రంథాలయ చైర్మన్ దాసరి నరసింహ, కోనేటి ఎల్లయ్య, జనగాం నర్సింహ, కల్లూరి మల్లారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## నాగరత్నం మృతికి ఎమ్మెల్యే చిరుమర్తి నివాళి

చిట్యాల రూరల్, మే 16 (ప్రభాతవార్త)



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగరత్నం(43) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారులను, సోదరులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ, వార్డు సభ్యులు బుస్సు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి పరామర్శ

చిట్యాల, మే 16 (ప్రభాతవార్త)



పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త గుమ్మి రామ్‌రెడ్డి తల్లి దమయంతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుమ్మి పాపిరెడ్డి, రామిరెడ్డిలను ఆయన పరామర్శించారు. ఆయన వెంట పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, ఏనుగు అంజిరెడ్డి, కోమటిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పరామర్శ

చిట్యాల, మే 16 (ప్రభాతవార్త)



పట్టణానికి చెందిన గుమ్మి దమయంతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం రాత్రి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్ రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుమారులు గుమ్మి రామిరెడ్డి, పాపిరెడ్డిలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, జిట్ట చంద్రకాంత్, కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, సిలివేరు శేఖర్ తదితరులు ఉన్నారు.

## ఎవరెస్టు సౌత్ బేస్ క్యాంపును అధిరోహించిన మండల వాసులు

నిడమనూరు, మే 16 (ప్రభాతవార్త)



మండల కేంద్రానికి చెందిన చావల వెంకటరెడ్డి, విజయలక్ష్మి దంపతులు ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించాలన్న మక్కువతో ప్రయాణం ప్రారంభించి దాదాపు ఐదు రోజుల్లో సుమారు 5365 మీటర్ల ఎత్తుపై భారతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మైనస్ డిగ్రీల మంచుతో కూడుకున్నటువంటి ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి ఔరా అనిపించారు. సాహసం చేసిన వెంకట్‌రెడ్డి దంపతులను పలువురు అభినందించారు.

## విజేత డిగ్రీకళాశాలలో రేపు జాబ్ మేళా: ప్రిన్సిపల్ ధనుంజయ

మిర్యాలగూడ క్రైం, మే 16 (ప్రభాతవార్త)

ఈనెల 18న మిర్యాలగూడ పట్టణంలోని విజేతడిగ్రీకళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆ కళాశాల ప్రిన్సిపల్ తెల్ల ధనుంజయ కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎన్ లేబరేటరీ ప్రైవేట్ లిమిటెడ్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళాకు పదోతరగతి 60శాతం మార్కులతో ఒకే అటెంప్ట్‌లో పాసైన 20 ఏండ్ల లోపు వయసు కలిగిన బాల బాలికలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. నిరుద్యోగ అభ్యర్థులకు చక్కటి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తే లక్ష్యంగా ప్రముఖ కంపెనీల సౌజన్యంతో విస్తృత జాబ్‌మేళాలను నిర్వహిస్తున్నట్లు ధనుంజయ పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ధృవీకరణ పత్రాలు తీసుకొని జాబ్‌మేళాకు హాజరుకావాలన్నారు. ఎంపికైన విద్యార్థులకు రూ.11వేల వేతనంతో పాటు ఉచిత శిక్షణలు కల్పించనున్నట్లు తెలిపారు. వివరాలకు సెల్: 9491651528, 8639994333ను సంప్రదించాలన్నారు.

## 22న కేంద్ర మంత్రి పర్యటన : పార్లమెంట్ ప్రభారీ ధర్మారావు

మిర్యాలగూడ అర్బన్, మే 16 (ప్రభాతవార్త)



ఈనెల 22న మిర్యాలగూడ పట్టణంలోని విఘ్నేశ్వర ఎస్టేట్‌లో నిర్వహిస్తున్న బిజెపి పార్లమెంటరీ ప్రవాస్‌యోజన సమావేశానికి కేంద్ర భారీ పరిశ్రమలశాఖ మంత్రి మహేంద్రనాథ్‌పాండే హాజరవుతున్నట్లు పార్లమెంట్ ప్రభారీ ధర్మారావు తెలిపారు. మంగళవారం పట్టణంలోని బృందావన్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సమావేశానికి రైతులు, యువకులు, ఆయా సంఘాల నాయకులు, వివిధ కుల వృత్తుల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు, అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్, ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎడ్ల రమేష్, చల్లా సీతారాంరెడ్డి, కొండేటి సరిత, బంటు సైదులు, సత్యప్రసాద్, వెంకట్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, పులి విద్యాసాగర్, జానకిరాంరెడ్డి, శేఖర్, బంటు గిరి, మైనార్టీ నాయకుడు భాష, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఉద్యోగి మృతి

మిర్యాలగూడ క్రైం, మే 16 (ప్రభాతవార్త)



వడదెబ్బతో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురంకు చెందిన ఎండి జానీబాబా(56) నల్లగొండలోని కమర్షియల్ టాక్స్ కార్యాలయంలో డ్రైవర్ కమ్ అటెండర్‌గా పనిచేస్తున్నాడు. ఈనెల 13న బజారుకు వెళ్లొస్తానని ఇంటి నుంచి బయటికి వెళ్లిన ఆయన తిరిగి ఇంటికి రాలేదు. అదే రోజు వడదెబ్బకు గురై పాత సీతారాంపురం మధుబార్ వెనకాల పడిపోయాడు. అదే రోజు చనిపోగా కుటుంబ సభ్యుల వివరాలు తెలియకపోవడంతో ఏరియా ఆసుపత్రిలో ని మార్చురిలో మృతదేహాన్ని భద్రపరిచారు. అన్ని చోట్ల వెతికి కుటుంబ సభ్యులు చివరి పోస్టుమార్టం గదిని పరిశీలించగా జానీబాబా మృతదేహాన్ని గుర్తించారు. మృతదేహం ఆచూకీ లభించడంతో కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. ముస్లీం సాంప్రదాయాల ప్రకారం మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, నలుగురు కుమారులు, కుమార్తెలున్నారు.

## శిలాఫలకంలో పేరు లేదని ఆవేదన వ్యక్తం చేసిన మూడవ వార్డు కౌన్సిలర్ నాగశిరీష

నాగార్జునసాగర్, మే 16, (ప్రభాతవార్త):

నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో నిర్మించిన అంతర్గత రోడ్ల శిలాఫలకంలో ఆవార్డు కౌన్సిలర్ నాగ శిరీష పేరు లేకపోవడంతో ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## ఘనంగా కామ్రేడ్ మారోజు వీరన్న వర్ధంతి

*అర్వపల్లి 16 ప్రభాతవార్త*



కులవర్గ సిద్ధాంతకర్త కామ్రేడ్ మారోజు వీరన్న 24వ వర్ధంతి మంగళవారం జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బహుజన కమ్యూనిస్టు పార్టీ, సామాజిక తెలంగాణ మహాసభ ఆధ్వర్యంలో మారోజు వీరన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి చామకూరి నర్సయ్య, సిపిఐఎంఎల్ రామచంద్రన్ పార్టీ, బహుజన సమాజ్ పార్టీ, బహుజన పొలిటికల్ సెంటర్, బహుజన మహాసభ, సామాజిక తెలంగాణ మహాసభ, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు బోడ బాలస్వామి, వెంకటయాదవ్, దడిపల్లి వెంకట్, దాసరి శ్రీను, చెరుకుపల్లి లక్ష్మణ్, గ్యార రాంబాబు, జీడి వెంకన్న, ధరావత్ నాగేందర్ నాయక్, బాబురావు, రమేష్, సరోజ, రమ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన మహానీయుడు కామ్రేడ్ మారోజు వీరన్న

*తుంగతుర్తి 16 ప్రభాతవార్త*

కులవర్గ నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త, తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరులూదిన నాయకుడు దళిత బహుజన ఉద్యమ స్ఫూర్తి ప్రధాత కామ్రేడ్ మారోజు వీరన్న బహుజనుల విప్లవ కెరటం అని పలువురు ఆయనను కొనియాడారు. మంగళవారం మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం వద్ద మారోజు వీరన్న 24వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవ విద్యార్థి నాయకునిగా ఉంటూ భారతదేశంలో కులాల మతాల కుంపటిలో నలిగిపోతున్న ప్రజలను చైతన్యవంతం కోసం పూలే, అంబేద్కర్‌ల వారసునిగా విప్లవోద్యమంలో మార్క్స్, మావో సిద్ధాంతంతో జోడించి అణగారిన కులాలతో ఐక్య దండోరా వేయించిన మొట్ట మొదటి ఇండియా విప్లవ వీరుడు మారోజు




వీరన్న అని అన్నారు. వీరన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పోరాటాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు. ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుంచి కొత్తగూడెం మారోజు వీరన్న స్థూపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి గ్రంథాలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మారోజు వీరన్న కుమార్తె దిశ, గ్రామ సర్పంచ్ నకిరేకంటి విజయ్, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, విమలక్క, టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్, బెల్లయ్యనాయక్, పూలే అధ్యయన వేదిక కన్వీనర్ పత్తేపురం విజయ్, తెలంగాణ క్రాంతి దళ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీరాజ బిసి సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షులు బొల్గా వెంకట్ యాదవ్, ఒయూ మట్టిపల్లి మహేష్, లివిన్, యాదగిరి, శ్రీనివాస్, దేవేందర్, తిరుపతి, విప్లవకుమార్, సురేష్‌కృష్ణ, లింగయ్య, శ్రీకాంత్, మహేష్, సింహాద్రి, కార్తిక్, దిలీప్, సైదులు, మారోజు వీరన్న కుటుంబ సభ్యులు, వీరన్న అభిమానులు, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, పూలే అధ్యయన వేదిక సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి యువజన సంఘం మండల అధ్యక్షునిగా కనకటి లింగయ్య ఎన్నిక

*నూతనకల్ 16 ప్రభాతవార్త*



తెలంగాణ బిసి యువజన సంఘం మండల అధ్యక్షునిగా కనకటి లింగయ్యను, ఉపాధ్యక్షునిగా వేల్పుల కిరణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ బిసి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మట్ట రాజుయాదవ్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో లింగయ్య మాట్లాడుతూ బిసి కుల గణన కోసం, చట్ట సభల్లో బిసిల రిజర్వేషన్ల కోసం, విద్యా ఉద్యోగ రంగంలో బిసిలకు అవగాహన కల్పిస్తూ నా వంతు నేను కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ పదవికి సహకరించిన తెలంగాణ బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేకపోతుల నరేందర్‌గౌడ్, బిసి యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసా శంకర్‌కు, దొనకొండ నరేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీన్, శ్రీకాంత్, సందీప్, హరీష్, బిసి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన

*తుంగతుర్తి 16 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడేపల్లి వేణు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏనుకుంట తండా గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమంపై కళా బృందంచే ఆటపాట మాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా కంటి వెలుగు, హరితహారం, సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, నీటి సంరక్షణ తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, తెలంగాణ సాంస్కృతిక కళాబృందం నాగరాజు, ఉదయ్, శ్రీకాంత్, రాములు, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో రాణించాలి

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*



గ్రామీణ ప్రాంత క్రీడాకారులు క్రీడా రంగంలో రాణించాలని నల్గొండ జడ్పి సిఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి పేర్కొన్నారు. వల్లాల మోడల్ స్కూల్లో సిఎం కప్ క్రీడా పోటీలను ఆయన మంగళవారం పరిశీలించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని వాలీబాల్ సర్వీస్ చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంత క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ నెల 15 నుంచి 17 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల స్థాయిలో గెలుపొందిన ఉత్తమ క్రీడాకారులను జిల్లా స్థాయికి సిఎం కప్ గేమ్స్‌కు పంపగలరని ఎంపిడిఓకు తెలిపారు. అనంతరం వల్లాలలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించారు. నీడనిచ్చే మొక్కలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, గురజాల ప్రధానోపాధ్యాయుడు సైదులు, సర్పంచ్ ఇంతియాజ్, పిఈటిలు మల్లేష్, జ్యోతి, వెంకన్న, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఐకెపి సెంటర్‌లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి: బొజ్జ చిన్నవెంకులు

*కేతేపల్లి, మే 16, ప్రభాతవార్త:*




భారత కమ్యూనిస్టు మార్క్సిస్టు కేతేపల్లి మండల కేంద్రంలో పార్టీ ఆఫీసులో పార్టీ మండల కమిటి సమావేశం జి. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు పిఏసిఎస్ ఐకెపి సెంటర్‌లో వరి ధాన్యం రాసులు 40శాతం వున్నవి వరినారులు పోసి వానకాలం పంటకు సిద్ధం సమయం వచ్చిన నేటికి రైతులు ధాన్యం అమ్ముకునే పరిస్థితి లేదు కాంటాలు వేసిన ధాన్యం మిల్లర్లు దగ్గర దిగుమతి కాకపోవడంతో లారీలు కొరత తీవ్రంగా వుంది. కాంటాలు వేసిన ధాన్యానికి పెండింగ్‌లో బిల్లులు వెంటనే చెల్లించి వ్యవసాయ సీజన్ మొదలవుతున్నందున అధికారులు చొరవ తీసుకొని కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల కమిటి సభ్యులు కర్రబాలయ్య, ఆదిమళ్ళ సుధీర్, చెవుగోని నాగయ్య, కోట లింగయ్య, చెర్కుసత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

*శాలిగౌరారం 16 ప్రభాతవార్త*

యాసంగిలో తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేయాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు జమ్ము రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ రెండు నెలలుగా శాలిగౌరారం మండలంలో వరి కోతలు కోసి ఐకెపి సెంటర్‌లో ధాన్యం దగ్గర పడిగాపులు కాస్తున్నారు. కడపర్తి పవన్ సాయి మిల్లర్, వల్లాల సాయి బాలాజీ మిల్లర్లు తడిసిన ధాన్యం పేరుతో క్వింటాకు 5 కిలోలు కోత విధించడం మరియు ఐకెపి సెంటర్లు 40 కేజీల 300 నికర తూకం ఉండగా 41 కేజీ 300 ధాన్యాన్ని తూకం వేయడం రైతులపై కోత విధించడం బాధకరమన్నారు. ఈ విషయంలో అధికారులు కూడా పట్టించుకోకపోవడం చాలా బాధకరమైన విషయం అన్నారు. ఈ వానకాలం సీజన్ పంట వేసే సమయం ప్రసన్నమైనప్పటికి కొనుగోలు చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి ఇకనైన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.


## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలు ప్రారంభం

*నిడమనూరు, మే 16 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరం(ఆంగ్ల మాధ్యమం)లో ప్రవేశానికి గాను పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రంజిత తెలిపారు. ఈ నెల 25వ తేదీ వరకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని, దరఖాస్తుకు ఎలాంటి ఫీజు లేదని తెలిపారు. ఎంపిసి, బైపిసి, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ఒక్కొక్క గ్రూప్‌లో 40 సీట్లు ఉంటాయని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు సంబంధిత వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చాన్నారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*అర్వపల్లి 16 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపిపి మన్నే రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీరప్రసాద్ యాదవ్ మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉపేంద్ర లింగరాజు, గ్రామశాఖ అధ్యక్షులు యల్లం రాజు యాదవ్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్‌ఓ చరణ్‌నాయక్, ఆప్తో మెట్రీషియన్స్ వేణు, ఏఎన్ఎం నాగరాణి, వార్డు సభ్యులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దోమల రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి

*కోదాడ రూరల్, మే 16 ప్రభాతవార్త*



కోదాడ పట్టణాన్ని దోమల రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో జరిగిన జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పట్టణంలోని ప్రతి ఇంటి యజమాని తమ భాద్యతగా ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం వలన దోమల వ్యాప్తిని నివారించవచ్చన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో అందరూ భాగస్వాములై పట్టణాన్ని దోమల రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా, పట్టణ వైద్య సిబ్బంది, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు, మున్సిపల్ పారిశుద్య కార్మికులు, రిసోర్స్‌పర్సన్‌లు పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

*నడిగూడెం, మే 16 ప్రభాతవార్త*



జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని తెల్లబెల్లి గ్రామంలో మంగళవారం త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ర్యాలీ చేపట్టారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరుస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి లక్ష్మీప్రసన్న డెంగ్యూ వ్యాధి సోకకుండా తీసుకోవాల్సిన చర్యలను తెలియజేశారు. దోమల కారణంగా ఈ వ్యాధి సోకనున్నందున నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవబత్తిని వెంకటనర్సయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా రహదారులు

*నడిగూడెం, మే 16 ప్రభాతవార్త*



రోజు రోజుకు ఎండ తీవ్రత పెరుగుతుంది. ఎండకు తోడు వేడిగాలి వస్తుండడంతో రహదారులపై నడిచి వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఉదయం 9 గంటలు కాగానే ఉక్కపోత ప్రారంభం అవుతుంది. 10 గంటలకే జనం ఇంటి ముఖం పడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. మండల కేంద్రమైన నడిగూడెం, చుట్టుపక్కల గ్రామాల్లో ఏ వీధి చూసినా నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. ఏసీలు, కూలర్లకు అతుక్కుపోతున్నారు. సాయంత్రం 6 గంటల తరువాతే జనం ఇళ్ల నుండి బయటకు వస్తున్నారు. ఈ నెల 25 నుండి రోహిణి కార్తె ప్రారంభం కానుంది. ఎండ తీవ్రత మరింత పెరగనుంది. ఇప్పటికే 42 డిగ్రీల సెల్సియస్ నుండి 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదువుతున్నాయి. రోహిణి కార్తెలో కూడా ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం లేకపోలేదు. శీతల పానియాలకు గిరాకీ పెరిగింది. తీవ్ర దాహమవుతుంది. 5-10 నిమిషాలకొకసారి మంచి నీరు తాగాల్సిన పరిస్థితి నెలకొంది. ఇళ్లల్లో ఉన్న వారు సైతం మంచి నీళ్లు తాగక తప్పడం లేదు. వడదెబ్బ సోకే ప్రమాదం ఉండడంతో జనం ఇళ్లకే పరిమితమయ్యారు. ముఖ్యంగా వృద్దులు ఎండబారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# ప్రజా ఆరోగ్యం తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం

*కోదాడ రూరల్, మే 16 ప్రభాతవార్త*



అందని ద్రాక్షగా ఉన్న ఖరీదైన కార్పోరేట్ ప్రైవేట్ వైద్యం తెలంగాణ ప్రభుత్వం పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందుబాటులోకి తెచ్చిందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మేళ్లచెరువు కాశీనాథం ఫంక్షన్ హాల్‌లో జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్బంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదస్సు, మానవహారం, ర్యాలీల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గత పాలకవర్గాలు ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేశాయని, వారి నిర్లక్ష్యంతో శిశు మరణాలు, అంటు వ్యాధులు ప్రబలి ఎంతో మంది ప్రాణాలు కోల్పోయేవారన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజారోగ్యం లక్ష్యంగా తీసుకుని ప్రజల ఇంటి ముంగిటకు వైద్యం అందుబాటులోకి తెచ్చిందన్నారు. గ్రామాల్లో పల్లె దవాఖానాలు ఏర్పాటు చేయడం, పట్టణాల్లో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తల్లి గర్భంలో ఉన్న శిశువు మొదలు కుని వయోవృద్దుల వరకు ప్రభుత్వం అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా చికిత్స అందిస్తుంద న్నారు. డెంగ్యూ, మలేరియా, కలరా వంటి వ్యాధుల నివారణ మనందరి సామాజిక భాద్యత అన్నారు. పరిసరాల పరిశుభ్రతతోనే అంటు వ్యాధుల నిర్మూలన జరుగుతుందన్నారు. ఇంటి పరిసరాల్లో వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మరుగు నీరు నిల్వ ఉండడం వలన దోమల వ్యాప్తి జరుగుతుందని, పారిశుద్య సిబ్బంది అప్రమత్తం కావాలన్నారు. డెంగ్యూ వ్యాధికి గురైన వారికి ప్రభుత్వ వైద్యం తక్షణమే అందిస్తామన్నారు. ఈ సందర్బంగా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ, మానవ హారంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి కోట చలం, ఉప వైద్యాధికారి నిరంజన్, డాక్టర్లు కళ్యాణ్ చక్రవర్తి, సాహితి, వెంకటరమణ, మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, యూనియన్ లీడర్ యాతాకుల మధుబాబు, ఎంవో షాబుద్దీన్, నాయకులు చందు నాగేశ్వరరావు, వెంపటి మధుసూదన్, షేక్ మదార్, అపర్ణ వెంకట్, కందుల చంద్రశేఖర్, వంటిపులి శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, సంపెట ఉపేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం


*కోదాడ టౌన్, మే 16 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఇటీవల ప్రతిష్టించిన అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళ వారం కావడంతో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు సోమిశెట్టి సత్యనారాయణ, రమాదేవి, గాయత్రికుమార్, హేమంత్ కుమార్, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్ విడుదల

*కోదాడ టౌన్, మే 16 ప్రభాతవార్త*



స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవ సభలో భాగంగా ఈ నెల 29న స్థానిక పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ తరపున 2022-23 సంవత్సరాలకు వివిధ సామాజిక సేవా రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి ఉత్తమ సేవా పురస్కారంతో పాటు వారిని సన్మానించనున్నట్లు ఆర్గనైజేషన్ ఫౌండర్ మాతంగి శైలజ తెలిపారు. మంగళవారం స్థానికంగా స్నేహిత ఉమెన్స్ ఆర్గనైజేషన్ ద్వితీయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎంపిపి కవిత రాధారెడ్డి, అరుణోదయ సంయుక్త సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు విమలక్క, ఓయు జెఎసి చైర్మన్ దరువు అంజన్న, తెలంగాణ ప్రజా గాయకులు ఏపూరి సోమన్న పాల్గొనున్నట్లు తెలిపారు. కోదాడ ప్రాంత ప్రజలంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పంది తిరపయ్య, నరసింహారావు, కల్యాణ్, నాగేశ్వరరావు, భాస్కర్, సైదులు, రాము, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వర్జీనియా రాష్ట్రంలో ఘనంగా ఉగాది, శ్రీరామనవమి వేడుకలు

*కోదాడ రూరల్, మే 16 ప్రభాతవార్త*

అమెరికాలోని వర్జీనియా రాష్ట్రంలో గ్రేటర్ రిచ్‌మండ్ తెలుగు



అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది, శ్రీరామనవమి వేడుకలను ఆ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి యెనిక, బృందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. తెలుగు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. కొత్తగా ప్రవేశపెట్టిన రాఫిల్ టిక్కెట్‌లు ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యదర్శి హసిత వజినేపల్లి, కార్యవర్గ సభ్యులు విజయ్ బైరా, గణేష్ కందుల, జగన్ నల్లపరాజు తదితరులు పాల్గొన్నారు. కాస్త ఉపయోగించిన బొమ్మలు, దుస్తులు దాతృత్వం కోసం సేకరించారు.

## అగ్ని ప్రమాదంలో నిమ్మ చెట్లు దగ్ధం

*నడిగూడెం, మే 16 ప్రభాతవార్త*



మండలంలోని కరివిరాల గ్రామంలో మంగళవారం జరిగిన అగ్ని ప్రమాదంలో ముగ్గురు రైతులకు చెందిన నిమ్మ తోటల్లోని నిమ్మ చెట్లు దగ్ధమైన సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ ఎల్‌టి లైన్లు గాలికి రాసుకుని నిప్పురవ్వలు ఎగిసిపడి నిమ్మ చెట్లపై పడడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఆవుల ఉపేందర్‌కు చెందిన నిమ్మతోటలోని చెట్లకు ముందుగా నిప్పురవ్వలు అంటుకున్నాయి. అదే విధంగా పక్కనున్న శ్యాంసుందర్‌రెడ్డితో పాటు మరో రైతుకు చెందిన నిమ్మ తోటల్లోని చెట్లకు మంటలు వ్యాపించడంతో చెట్లు దగ్ధమయ్యాయి. అంతే కాకుండా విద్యుత్ మోటార్లు కూడా కాలిపోయాయి. అగ్ని ప్రమాదాన్ని గుర్తించిన రైతులు నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చారు. సుమారు రూ. 5 లక్షల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు భాదితులు పేర్కొన్నారు. జీవనాధారమైన నిమ్మ చెట్లు కాలిపోవడంతో భాదితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం మంజూరు చేయాలని సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ కోరారు.

# ఈగల నుండి కాపాడండి బాబోయ్



## ఆ గ్రామంలో తినలేరు ,పడుకోలేరు

**చింతపల్లి ,16మే,ప్రభాతవార్త :** ఈగలు ఇప్పుడు ఈ పేరు చెబితేనే ఆ గ్రామం వణుకుతోంది. ఓ ఈగ తలుచుకుంటే ఎంతటి ఇబ్బందులు పెడుతుందో ఈగ సినిమాలో చూశాం. అది సినిమా.. మరి నిజ జీవితంలోనూ ఈ ఈగలు ఓగ్రామానికి కష్టాలు తెచ్చిపెడుతున్నాయి. లక్షలాది ఈగలు ఒక్కసారిగా ఆ గ్రామాన్ని చుట్టుముడుతున్నాయి. దీంతో గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులు అన్ని ఇన్నికావు. అసలీ ఈగల గోలేంటి అనుకుంటున్నారా...ఇది చింతపల్లి మండలపరిధిలోని దేవుల తండా గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య.తృప్తిగా భోజనం చేయలేరు. హాయిగా నిద్రపోలేరు, ఆహ్లాదంకోసం ఇంటి బయటకు రాలేరు. ఇంట్లో ఉన్నా ,బయట ఉన్నా సమస్యే.ఆషామాషిగా తీసుకోలేని ఈగల సమస్య ఆ గ్రామంలో ఎటు చూసినా ఈగలే. చింతపల్లి మండలపరిధిలోని దేవుల తండా గ్రామంలో సుమారు 150 కుటుంబాలు ఉన్నాయి. గ్రామంలో ఎక్కడ చూసినా ఈగలే. ఇంటి ఆవరణ మొదలు భోజనం చేయడానికి కూడా ఇబ్బందుల పడుతున్నారు ఆగ్రామ ప్రజలు. ఈగలు స్వైరవిహారం చేస్తుండటంతో గ్రామస్తులకు కంటిమీద కునుకు కరువైంది.ఈగల బెడదతో గ్రామంలోని చిన్న పిల్లలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఈగల దండయాత్రతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. మండలంలోని పలు గ్రామాలలో ఈగల సంచారం విపరీతంగా ఉంది.ఎన్ని సార్లు అధికారులకు సమస్య విన్నవించినా పట్టించుకోవడంలేదని అంటున్నారు. ఈగలనుండి కాపాడమని వేడుకుంటుకుంటున్నారు. దేవుల తండాలో ఈగల మోతకు కారణం గ్రామానికి దగ్గరలో ఉన్న కోళ్లఫారాలే. గ్రామానికి అతి దగ్గరలో ఆర్ఐ యాదయ్య కోళ్లఫారాలు ఉన్నాయి. వాటి వ్యర్థాలకారణంగానే ఈగలు ఈ గ్రామంపై దాడి చేస్తున్నాయని అంటున్నారు గ్రామస్తులు. కోళ్ల ఫారాల యాజమాలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవవడంలేదని తెలుస్తోంది. అధికారులను కూడా మేనేజ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కోళ్ల ఫారాల దగ్గరకు ఎవరూ వెళ్లే అవకాశం లేకుండా చుట్టూ కంచె వేశారు. గేట్టు పెట్టి తాళాలు వేశారు. చివరకు పశుపక్షాదులను సైతం ఈగలు వదలట్లేదు.గడిచిన కొన్నేళ్లుగా గ్రామస్తులను కష్టాలకు గురిచేస్తోంది. ఈగల బెడద నుండి తమను కాపాడాలని జిల్లా అధికారులను గ్రామస్తులు వేడుకుంటున్నారు..

### వాంకుడోవత్ శారద...



కోళ్ల ఫారాల వల్లే గ్రామంలో సంచరిస్తున్న ఈగలకు కారణం. చిన్న పెద్ద తేడాలేకుండా ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. దీంతో గ్రామస్తులు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది.గ్రామ సమీపంలోని కోళ్లఫారాలనుండి వచ్చే వ్యర్థ పదార్థాల కారణంగానే ఈగలవ్యాప్తి అధికం అయ్యింది. కోళ్లఫారాల యజమానులకు అనేకమార్లు చెప్పుకున్నా పట్టించుకోవడంలేదు.

### వాంకుడోవతు శంకర్‌నాయక్



ఈగల బెడదపై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదు.ఇకనైనా జిల్లా అధికారులు తమ పరిస్థితులను అర్థం చేసుకుని ఈగల బెడద నుండి విముక్తి కలిగించాలి. ఈగల కారణంగా మా గ్రామ ప్రజలు అనారోగ్యం బారిన పడి ప్రాణాలపైకి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంటుంది, ఇప్పటికే గ్రామస్తులు కొందరు గ్రామం వదిలి వెళ్లి పోతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి మాగ్రామ సమీపంలో ఉన్న ఆర్ఐ యాదయ్య కోళ్ల ఫారాలపై చర్యలు తీసుకొని గ్రామస్తులను కాపాడాలి

# త్రిబుల్ ఆర్ రోడ్డు మళ్లింపుపై ముఖ్యమంత్రితో లేఖ రాయించుకురా

-ప్రధానమంత్రితో అపాయింట్మెంట్ నేను తీసుకుంటా

-రైతులకు న్యాయం చేద్దాం సోదరా

-ఎమ్మెల్యే పైళ్లకు, బీజేపీనేత గూడూరు నారాయణరెడ్డి సూచన



**భువనగిరి ప్రభాతవార్త:** రీజినల్ రింగ్ రోడ్డు(త్రిబుల్ ఆర్) దారి మళ్లించి రైతుల భూములను కాపాడడానికి ముఖ్యమంత్రితో లేఖ రాయించుకోవస్తే తాను ప్రధానమంత్రితో అపాయింట్మెంట్ తీసుకుంటానని బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి సూచించారు. ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే సీఎంతో లేక రాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. త్రిబుల్ ఆర్ రోడ్డు విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కానీ ఎమ్మెల్యేగా తనకు గాని సంబంధం లేదు, పూర్తిగా కేంద్ర ప్రభుత్వానిదేనని, రింగ్ రోడ్డు మళ్లింపు విషయంలో ఎటువంటి పోరాటానికైనా సిద్దమేనని ఇటీవల ఎమ్మెల్యే పైళ్ల ప్రకటించిన నేపథ్యంలో నారాయణరెడ్డిపై విధంగా స్పందించారు. రింగ్ రోడ్డు భూ బాధితుల మొర వివనడానికి ముఖ్యమంత్రితో ఎమ్మెల్యే సమయం తీసుకుంటే 1000 మంది భూ బాధితుల రైతులను ప్రగతి భవనం వద్దకు తీసుకు వస్తా అని, అందుకు సిద్ధమేనా రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంద అంటూ బీజేపీ నేత ప్రశ్నించారు. త్రిబుల్ ఆర్‌పై 3డి రాకముందే బాధ్యత తీసుకోవాలని నిర్లక్ష్యం చేస్తే రైతుల పాపం తగలడమే కాకుండా వారి ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎమ్మెల్యే అనే వ్యక్తి డేగ మాదిరిగా నియోజకవర్గం అంతా తిరుగుతూ పని చేయాలి తప్ప రెండు పోలీస్ వాహనాల భద్రత మధ్య తిరగగానే సమస్యలు పరిస్కారం కావు, నియోజకవర్గంలో అనేక సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారని విమర్శించారు. ఈ సమావేశంలో నరోత్తం రెడ్డి, కొల్లోజు సతీస్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రంగారెడ్డి, గూడూరు నారాయణరెడ్డి యువసేన అధ్యక్షులు వల్దాస్ రాజు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల వ్యాపారులను ఉక్కుపాదంతో అణిచి వేయాలి

-రైతాంగ ప్రయోజనాలు కాపాడడమే బాధ్యతగా పనిచేయాలి

-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో మంత్రి నిరంజన్ రెడ్డి



**భువనగిరి ప్రభాతవార్త :** నకిలీ విత్తనాలను పకడ్బందీగా అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్ రెడ్డి వీడియో కాన్షరెన్స్ ద్వారా సూచించారు. ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి సూచించారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడడమే పరమావధిగా అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర డీజీపీ అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులతో కలిసి మంత్రి నిరంజన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషన్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులు సమీక్ష జరిపారు. వానాకాలం సాగుకు



సంబంధించి సుమారు 18 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో పంటల సాగుకు అవసరమైన ఎరువుల, విత్తనాల కొరకు తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో నకిలీ, నాసీకరం విత్తానాలో రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్‌లో అమ్ముడుబోయ్యే అన్ని రకాల విత్తనాలను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడ కూడా నకిలీ విత్తనాలు అనే పదం వినిపించకూడదని, ఈ విషయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టిని పెట్టిందని, ఎంతో అప్రమత్తతో విధులు నిర్వర్తించి దేశ వ్యాప్తంగా అవసరమైన విత్తనాలలో అరవై శాతం విత్తనాలను తెలంగాణ రాష్ట్రమే సమకూరుస్తుందని, ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాల బెడద లేకుండా పకడ్బందీగా వ్యవహరించాల్సిన అవసరం మనపైన ఉందని అన్నారు. ఆంధ్ర, గుజరాత్ ఇతర ప్రాంతాల నుండి నకిలీ విత్తనాలు తెలంగాణ రాష్ట్రం లోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ అధికారులతో కూడిన టాస్క్ ఫోర్స్ బృందాలు సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగిస్తూ విరివిగా తనిఖీలు నిర్వహించాలని డీజీపీ అంజనీ కుమార్ సూచించారు. గత సంవత్సరం సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి నకిలీ విత్తనాల బెడద లేకుండా కట్టడి చేశారని, ఈ సంవత్సరం కూడా అదే స్పూర్తితో పని చేయాలని అన్నారు. నకిలీ విత్తనాల దందాను నిర్వహించే వారిని గుర్తించి, అవసరమైతే వారిపై పీడీ యాక్టు పెట్టాలని సూచించారు. నకిలీ విత్తనాల కేసులతో సంబంధం కలిగి ఉన్న పాత నేరస్థులను తహసిల్దార్ల ఎదుట బైండోవర్ చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డీసీపీ రాజేష్ చంద్ర, జిల్లా వ్యవసాయ అధికారిని అనురాధ, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**పెద్దవూర, మే 16 ప్రభాతవార్త:**

పెద్దవూర మండలం కుంకుడుచెట్టు గ్రామపంచాయతీ సర్పంచ్ రమావత్ ప్రియాంక చెక్ పవర్‌ను రద్దు చేస్తూ డివిజన్ పంచాయతీ అధికారి ప్రతాప్ ఉత్తర్వులు జారీ చేశారని మండల ఎంపిడిఓ విజయకుమారి మంగళవారం తెలిపారు. నిధులు దుర్వినియోగంపై పంచాయతీ ఉన్నతాధికారులకు గ్రామస్తులు, వార్డు మెంబర్లు మార్చి 20న జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై డివిజన్ పంచాయతీ అధికారులు వార్డు మెంబర్లను, ప్రజలను విచారణ చేపట్టి జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డికి మెమోరెండం సమర్పించారు. దీంతో సర్పంచ్‌కి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. దీనిపై సర్పంచ్ సరైన వివరణ ఇవ్వక పోవడంతో చెక్ పవర్ రద్దు చేస్తూ మంగళవారం కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపిడిఓ తెలిపారు. ప్రస్తుతం చెక్ పవర్‌ను ఎంపిఓకు అప్పగించినట్లు తెలిపారు.

# నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకం

త్రిపురారం,16మే,(ప్రభాతవార్త):
శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలని ,నేర నియంత్రణలో సిసి కెమెరాల పాత్ర కీలకమని ఎస్ఐ గుండు శోభన్‌బాబు అన్నారు.మంగళవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో నల్లగొండజిల్లా పోలీస్ శాఖ సౌజన్యంతో త్రిపురారం పోలీస్‌ల ఆధ్వర్యంలో వ్యాపార,వాణిజ్యసముదాలలో సీసీ టివి కెమెరాల ఏర్పాటు అవశ్యకత, నిర్వహణ సైబర్‌నేరాల పట్ల అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా ఒక పోలీస్ సమానమని, వ్యాపారస్తులు విధిగా తమ దుకాణాలు ,వ్యాపారసముదాయాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,దాంతో తమ భద్రతతో పాటు దొంగతనాలు,తదితర ఘటనలు ఆయా ప్రాంతాలలో సంభవిస్తే నేరస్తులను త్వరగా పట్టుకోవచ్చన్నారు. ప్రతి పౌరుడు యూనిఫాంలేని పోలీసని,అందుకు ప్రజలు సామాజిక బాధ్యతను గుర్తించి పోలీసులకు సహకరించాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల వినియోగం



పెరుగుతున్నందున సులువుగా డబ్బు సంపాదించేందుకు సైబర్ నేరాలకు పాల్పడు సాంకేతిక వాడకం పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డితో పాటు వ్యాపారులు బాసిరెడ్డి, జానారెడ్డి,

# సిపిఆర్‌తో విలువైన ప్రాణాలను కాపాడవచ్చు - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మే 16 (ప్రభాతవార్త
సీపీఆర్ నేర్చుకుంటే ప్రతి విలువైన ప్రాణాన్ని కాపాడవచ్చని , ప్రతి ఒక్కరికీ దీనిపై అవగాహన కల్పించాలని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో స్థానిక మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్యక్షతన ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులకు వైద్య ఆరోగ్య శాఖ , నార్కట్‌పల్లి, అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో ఇచ్చిన సిపిఆర్ పై శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.దేశవ్యాప్తంగా కేవలం రెండు శాతం మందికే సిపిఆర్‌పై అవగాహన ఉందని అందరికీ అవగాహ కల్పించడానికే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, సడెన్ కార్డియాక్ అరెస్టులతో 15 లక్షల మంది చనిపోతున్నారని ప్రతీ ఒక్కరూ దీనిపై అవగాహన పెంచుకోవాలని ఆయన అన్నారు.ప్రతి ఇంటిలో కనీసం ఒక్కరికైనా నేర్పించాలని, అందుకొరకు గ్రామాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని ఆరోగ్య శాఖకు సూచించారు.కార్యక్రమానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని అన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మండల అభివృద్ధి



అధికారి జి.యాదగిరి, వైద్యధికారులు డా॥జి.రామకృష్ణ, డా॥శ్రీనివాస్, పి.సురేందర్, డా॥సారా సుల్తానా, సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు, తహసిల్దార్ పి.సైదులు, నాయబ్ తహసిల్దార్ మురళీమోహన్, ఏపిఎం శ్రీనివాస్, పంచాయితీ కార్యదర్శులు, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ,వీఆర్ఏలు, ఆర్‌టిసి సిబ్బంది,ఐకెపి సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది, ఐసిడిఎస్, పోలిస్ శాఖ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్డి కార్పొరేషన్ సాధించే వరకు పోరాటం సాగించాలి

వలిగొండ (ప్రభాతవార్త):
రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు రెడ్లు ఐక్యమత్యంగా పోరాటం సాగించాలని రెడ్డి కార్పొరేషన్ సంఘం మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్‌లో రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ కమిటీల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 22న భువనగిరిలో నిర్వహించే సభలో రెడ్డి సంక్షేమ సంఘం గ్రామ కమిటీల బలోపేతం, రెడ్డి కార్పొరేషన్ సాధన కోసం భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం, రైతు సమస్యలపై, ప్రభుత్వ సబ్సిడీలు, పేద విద్యార్థుల విదేశీ చదువుల స్కాలర్ షిప్‌ల మంజూరు కోసం సంఘం అభివృద్ధి కోసం, ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల పూర్తిస్థాయిలో అమలు కోసం ప్రణాళికను రూపొందించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండల కోశాధికారి జక్క సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి



జక్క పద్మారెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, జక్క జంగారెడ్డి, పాశం సత్తిరెడ్డి, మామిడి సత్తిరెడ్డి, వరకాంతం రాజేందర్‌రెడ్డి, ఫక్కీర్ మోహన్‌రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా సమ్మేళనం జయప్రదం చేయండి

మోత్కూరు, (ప్రభాతవార్త ::
ఈ నెల 18న హైద్రాబాద్‌లో నాగోల్ శుభం గార్డెన్‌లో జరిగే ఓబీసీ మోర్చా సమ్మేళనం విజయవంతం చేయాలని ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోచం సోమయ్య పిలుపునిచ్చారు. మోత్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ .. రాష్ట్ర జనాభా 52 శాతం ఉన్న బీసీలు రాజ్యాధికారానికి దూరంగా ఉంటూ దేశంలో ద్వితీయ శ్రేణి పౌరులుగా జీవిస్తున్నారని అన్నారు. ఓబీసీలు దేశ సంపదను సృష్టించే యంత్రాలుగా ప్రభుత్వాలు చూస్తున్నాయని విమర్శించారు. బీసీలకు వారి జనాభా ప్రకారం రాజ్యాధికారం దక్కినప్పుడే వారు అభివృద్ధి చెందుతారని, అందుకోసం ఓబీసీ సమస్యలపై బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని నాగోల్‌లో శుభం గార్డెన్‌లో ఓబీసీ మోర్చా సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనంలో ఓబీసీల సమస్యలు పరిష్కారాలు రాజ్యాధికారానికి భాగస్వామ్యం కావడానికి అడ్డు ఉన్న సమస్యలపై చర్చలు జరుగుతాయని



తెలిపారు. ఈ సమ్మేళనానికి ఓబీసీలోని ప్రజాప్రతినిధులు, మేధావులు, యువ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షుడు ముత్తినేని తిరుమలేష్, పట్టణ బీజేపీ అధ్యక్ష, కార్యదర్శులు భయాన్ని రాజుసజ్జనంమనోహర్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు కన్నెబోయిన కృష్ణ, నాయకులు సురేష్‌చారి, పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మే 16 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్ర త్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శిం చుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘన సన్మానం

మఠంపల్లి మే 16 (ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి నూతన పాలక మండలిగా ఎంపికైన పాలక మండలి సభ్యులు మంగళవారం హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆయను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా పాలక మండలి సభ్యులు మాట్లాడుతూ పవిత్రక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం అభివృద్ధిలో వారిని భాగస్వాములుగా చేసి నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి సర్పంచ్ విజయలక్ష్మి వెంకటరమణ, పాలక మండలిసభ్యులు కుమ్మరికుంట్ల వెంకటనారాయణ, కందె వెంకన్న, మన్నెం శేఖరెడ్డి, గోలి శ్రీను, రామకృష్ణ, రా మయ్య, కామేశ్వరమ్మ, నరసింహారావు, కొండల్‌రెడ్డి, చల్లా ప్రకాశ్, శ్రీనివాసాచార్యులు, అలీనాయక్ తదితరులు న్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

హాలియా, (ప్రభాతవార్త, మే 16:



ప్రతి ఒక్కరూ పేపర్ బ్యాగ్స్, జ్యూట్ బ్యాగ్స్ వాడాలని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. మంగళవారం హాలియాలోని అంగన్‌వాడీ 1 కేంద్రంలో పర్యావరణపై తల్లులకు సమావేశం ఏర్పాటు చేసి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల చెరువుల, నదులు కలుషితమవుతున్నాయని కలుషితమైన నీరు, ప్లాస్టిక్ కవర్స్ వాడకం వల్ల క్యాన్సర్ ఫ్లూ అనేక రకాలైన వైరస్‌ల బారిన పడడం జరుగుతుందన్నారు. రోజు రోజుకు నీటి నిలువలు భూగర్భ జలాలు తగ్గిపోతూన్నాయని ప్రతి ఒక్కరూ వర్షపు వాటర్ కొరకు హార్వేస్టర్ ఏర్పాటు చేసుకోవాలని దీని వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రాజ్యలక్ష్మి, ఆయా ఇందిరా, గర్భవతులు, బాలింతలు, ప్రీ స్కూల్ పిల్లలు తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ నివారణపై అవగాహన ర్యాలీ

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో జాతీయ డెంగ్యూ నివారణపై ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నాడు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి మాట్లాడుతూ ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ (పులి దోమ) ఇంటి పరిసరాల్లో వాడి పడేసిన చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకోని పగటి పూట కుడుతుందని వారానికి ఒకసారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, సిహెచ్‌ఓ బిచ్చునాయక్, పల్లె దవాఖానా డాక్టర్ సమతరాణి, డాక్టర్ శిరీష, సూపర్‌వైజర్ రామచంద్రు, స్వరూపకుమారి, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశానికి ఇంటర్ దరఖాస్తుల ఆహ్వానం

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాల్టీ అనంతారంలోని మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరంలో విద్యార్థులు చేరడానికి ఈ నెల 16 నుండి 25 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్‌లో ఎంపిసి, బైపిసి, సిఈసి, ఎంఈసి గ్రూప్‌లలో 40 సీట్ల చొప్పున 160 ఖాళీలు ఉన్నాయని ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా భోగశ్రీరాములు వర్ధంతి వేడుకలు



**ఆలేరు, మే 16, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపల్ పరిధిలో ప్రతిఘటన పోరాట యోధుడు వరంగల్ జిల్లా సెక్రెటరీ అమరుడు కామ్రేడ్ భోగ శ్రీరాములు వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని మంగళవారం రోజున సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మామిడాల బిక్షపతి అఖిల, బారత రైతు కూలీ సంఘం జిల్లా అద్యక్షులు కళ్లేపు ఆడవయ్య, డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఇక్కిరి శ్రీనివాస్, శికీలం కుమారస్వామి, ఎలగందుల సిద్దులు, పంజాల మురళి, గడ్డం నాగరాజు, ఇక్కిరి బీరయ్య, వడ్లకొండ నాగరాజు, మరజోడు సిద్దేశ్వర్, మాలోత్ మోతిలాల్, నేరేడు స్వామి, కోలా క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# 30వ రోజుకు చేరుకున్న వివోఏల సమ్మె

**చండూరు,16మే,ప్రభాతవార్త:**

వివోఏల నిరవధిక సమ్మె మంగళవారం 30వ రోజుకు చేరుకుంది. చండూరు మండల కేంద్రంలోని మహిళా సమైఖ్య ఆఫీస్ ముందు వివోఏలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడి చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఆన్‌లైన్ సేవలు రద్దు చేయాలని, అర్హులైన వారికి సిసిలు ప్రమోషన్లు, సెర్ఫ్‌నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మోగుదాల వెంకటేశం, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెరిపోతుల ధనుంజయ గౌడ్, వివోఏల మండల అధ్యక్షులు యాదగిరి, కార్యదర్శి అహల్య, మిట్టపల్లి అరుణ, మాదగోని అరుణ, లెంకల రాణి, పెండ్యాల లలిత, సుగుణ, జక్కలి యాదమ్మ, గుడిసె కవిత, పుష్ప కుమారి, సరికొండ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# 19న బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

ఈ నెల 19న తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం, సమీక్ష సమావేశం, బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి కోరారు. మంగళవారం మున్సిపాల్టీ కేంద్రంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నివాసంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సంక్షేమ పథకాలను గడప గడపకు తెలియజేసి పార్టీని బూత్‌ల వారిగా పటిష్టం చేయాలని కోరారు. మండల, మున్సిపాల్టీలోని అన్ని బూత్‌లలో పార్టీని బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, బిఆర్ఎస్ పార్టీ మున్సిపాల్టీ అధ్యక్షులు తిరుమని యాదగిరి, పార్టీ జిల్లా నాయకులు దూపటి రవిందర్, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్, ఎంపిటిసి ప్రవీణ్, పొన్న సమత వెంకన్న, సంకేపల్లి నరోత్తంరెడ్డి, దుంపల కృష్ణారెడ్డి,



తొండ సర్పంచ్ శాతవాహనరావు, కౌన్సిలర్లు బత్తుల శ్రీను, పత్తెపురం సరిత, మహేశ్వరం సందీప్ జైరాం, గిలకత్తుల ప్రియలత రాముగౌడ్, కన్నెబోయిన లక్ష్మయ్య, దాచేపల్లి వెంకన్న, కుదురుపాక రాములు, వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, నాని, గొలుసుల మల్లయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపాల్టీ కౌన్సిలర్లు, గ్రామశాఖ అధ్యక్షులు, మున్సిపాల్టీ వార్డు అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్ష

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

పాలిటెక్నిక్ కోర్సులలో చేరడానికి నేడు పాలిసెట్ ఎంట్రెన్స్ పరీక్షలు ప్రభుత్వం నిర్వహిస్తుందని ప్రిన్సిపాల్ కె.రవిందర్ తెలిపారు. పాలిటెక్నిక్‌లో మూడు సంవత్సరాలు ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ డిప్లమా కోర్సులతో పాటు వ్యవసాయ డిప్లమా ప్రవేశం కోసం జరిగే నేడు ఉదయం 11 గంటల నుండి 1.30 వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. తిరుమలగిరిలో రెండు పరీక్ష కేంద్రాల నుండి ఒకటి పాలిటెక్నిక్ కళాశాల తిరుమలగిరి 300 మంది విద్యార్థులు, తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం 48 మంది విద్యార్థులు మొత్తం 348 మంది విద్యార్థులు హాజరవుతున్నారని విద్యార్థులు పరీక్ష కేంద్రంలోకి గంట ముందుగా అంటే 10 గంటలకే అనుమతిస్తారని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు ఉదయం 10 గంటలకే పరీక్ష హాల్లోకి చేరుకోవాలని సూచించారు.



విద్యార్థులు తమ వెంట హాల్ టికెట్ హెచ్‌బి పెన్సిల్, ఎరైజర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకరావాలని సూచించారు. పరీక్ష ప్రారంభ 11 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను అనుమతించబడదని ఆయన తెలిపారు.

# ఘనంగా మారోజు వీరన్న వర్ధంతి

**తిరుమలగిరి 16 ప్రభాతవార్త**

పోరాటాల సిద్ధాంతకర్త తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటానికి మార్గం చూపిన కామ్రేడ్ మారోజు వీరన్న 24వ వర్ధంతిని మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే అధ్యయన వేదిక రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ దేశంలో కొనసాగుతున్న నిచ్చెన మెట్ల సామాజిక కుల వ్యవస్థపై తిరుగుబాటు చేసి కల నిర్మూలన జరగకుండా వర్గ ఐక్యత సాధ్యం కాదని కామ్రేడ్ మారోజు వీరన్న చెప్పాడని తెలిపారు. తెలంగాణలో సబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం జరగాలని మార్గం చూపాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న, వీరన్న కూతరు మారోజు దిశ, బిసి



సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, పత్తేపురం యాదగిరి, కడెం లింగయ్య, ఎల్లంల యాదగిరి, ఎంఎస్‌పి జిల్లా కమిటీ నాయకులు కందుకూరి శ్రీను, మొల్కపురి రాంబాబు, బిసి సంఘం నాయకులు బ్రహ్మం, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరి గుడిసెలు దగ్ధం

**పెన్‌పహాడ్, మే 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ప్రమాద వశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంగళవారం మూడు పూరిండ్లు, గడ్డివాము దగ్దమై లక్ష రూపాయల ఆస్తి నష్టం జరిగినట్లు ఆర్ఐ స్వప్న తెలిపారు. ఆమె తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన నకిరేకంటి దేవయ్య ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ సర్క్యూట్ జరిగి పక్కనే ఉన్న మీసాల పున్నయ్య, నకిరేకంటి చిన్న ఈదయ్య పూరి గుడిసెలు, గడ్డివాములకు అంటుకొని పూర్తిగా దగ్దమైయ్యని ఇండ్లల్లో ఉన్న సామాగ్రి, బట్టలు, ధాన్యం, నగదు కాలీపోయి ఆ కుటుంబాలకు సుమారు లక్ష రూపాయల ఆస్తి నష్టం సభవించిందని పంచనామా నిర్వహించి తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ సిబ్బందితో కలిసి మంటలను అర్పెందుకు సహకరించి ప్రమాద వివరాలను బాదిత కుటుంబాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కుటుంబాలను పరామర్శించి,



ఓదార్చిన సర్పంచ్ దనియాకుల కోటమ్మ సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగేందర్ మాట్లాడుతూ కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో నాయకులు ఎగ్గడి మురళి, మామిడి భోభన్‌బాబు, నకిరేకంటి మైసయ్య, మీసాల జానయ్య, నకిరేకంటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు క్రీడలు వెల.. వెల..

## ఇక మిగిలింది ఒక్కరోజే...

## మండల స్థాయి క్రీడలు సక్సెస్ అయ్యేనా..



**పెన్‌పహాడ్, మే 16, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీసి ఉత్తమ క్రీడాకారులకుక సర్టిఫికేట్లు అందించేందుకు విద్యాశాఖక సహకారంతో మండల స్థాయి నుండి ప్రారంబించి మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు జిల్లా స్థాయిలో కూడా క్రీడలు నిర్వహించుటకు గాను సోమవానం నుండి మూడు రోజుల పాటు మండల స్థాయి కబడ్డీ, కోకో, వాలీబాల్, క్రీడలు నిర్వహించేందుకు ఎంపీపీ చేతుల మీదుగా ప్రారంభం చేయగా రెండవ రోజు మంగళవారం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు క్రీడాకారులు వస్తే క్రీడలు నిర్వహించడానికి మండల విద్యాధికారితో పాటు పీఈటీ ఉపాధ్యాయులు మాత్రమే హాజరైయ్యారు. కానీ క్రీడకు సంబంధించిన క్రీడకారులు హాజరు కాకపోవడంతో స్థానిక కెజిబివి పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణం వేల వేల పోయింది గ్రామానికొక టీం చొప్పున హాజరయ్యేలా చూడాలని అన్ని గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులకు, కింద స్థాయి అధికారులకు ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల జారీ చేసిన క్రీడాకారులకు అవగాహన కలిపించడంలో ప్రజా ప్రతినిదులు, అధికారులు విఫలమయ్యారని అదేవిధంగా వేసవి కాలం కావడం, గెలుపొందిన క్రీడాకారులకు ఎటువంటి నగదు బహుమతులు అందిచకపోవడంతో క్రీడలకు హాజరు కాలేక పోతున్నామని క్రీడాకారులు తెలపకనే తెలుపుతున్నారు. మండల స్థాయిలో ఇంకా బుధవారం ఒక్కరోజు మాత్రమే మిగిలి ఉండగా చివరి రోజైన క్రీడాకారులు హాజరవుతారో.. లేదో.. క్రీడలు సక్సెస్ అయ్యేనో.. లేదో వేచి చూడాల్సిందే...


# జిల్లా గ్రంథాలయంలో ఇకపై స్నాక్స్‌తో పాటు మధ్యాహ్న భోజనం

## మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



**సూర్యాపేట, మే 16, ప్రభాతవార్త:**
పోటీ పరీక్షల కోసం జిల్లా గ్రంథాలయానికి వచ్చే విద్యార్థి, యువతకు స్నాన్స్‌తో పాటు సొంత ఖర్చులతో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రకటించారు. మంగళవారం రోజున ఆయన సూర్యాపేట జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న యువతీ యువకులతో ఆయన మాట మంతి సాగించారు. ఆధునిక పరజ్ఞానంతో కూడిన గ్రంథాలయ భవనాన్ని నిర్మించనున్నట్లు త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్వయం ఉపాది పై మహిళలు దృష్టి సారించాలని ఆయన పిలుపునిచ్చారు. తాను గ్రంథాలయంలో ఉద్యోగం కోసం ఏనాడూ చదువలేదని, విజ్ఞానం కోసమే చదివినానని అన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతీ యువకులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి, వారికి కావాల్సిన సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మంత్రి వెంట గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, కౌన్సిలర్లు భరత్, మహాజన్, జహీర్, కుంబం రాజేందర్, మడిపల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ హాస్టల్‌కు ప్రభుత్వ భవనం నిర్మించాలని తహసిల్దార్‌కు వినతి



**నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త**
నేరేడుచర్లలోని ఎస్సీ హాస్టల్‌కు 633 సర్వేనెం.లోని ప్రభుత్వ భూమిలో స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ వి.సరితకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మండల టిడిపి అధ్యక్షుడు ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ నేరేడుచర్లలో ప్రభుత్వం గత 40 సంవత్సరాల క్రితం ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఏర్పాటు చేసినప్పటికీ ప్రభుత్వ భవనం నిర్మించకపోవడంతో విద్యార్థులు అద్దెభవనంలో అరకొర వసతులతో విద్యనభ్యసిస్తున్నారని అన్నారు. స్థానిక సర్వే నెం.633లో స్థలం కేటాయించి భవనం నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందమళ్ల వెంకన్న, గజగంటి రామారావు, పాతకోటి అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించడం దేశభక్తికి నిదర్శనమా

## - బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్

**నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడం దేశభక్తికి నిదర్శనమా అని బిఎస్‌పి జిల్లా ఇంఛార్జ రాపోలు నవీన్‌కుమార్ ప్రశ్నించారు. మంగళవారం నేరేడుచర్లలో సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కారుచౌకగా అంబానీ, అదానీలకు కట్టబెట్టడాన్ని ప్రజలందరు గమనిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా బిజెపికి ఎదురుగాలి ప్రారంభమైందని, ఇటీవల హిమాచల్ శాసనసభ ఎన్నికలు, ఢిల్లీ మునిసిపల్ కార్పోరేషన్ ఎన్నికలు, కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో బిజెపిని ప్రజలు తిరస్కరించారని అన్నారు. కొంతమంది నాయకులు మత విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. ఈ సమావేశంలో బిఎస్‌పి పట్టణ అధ్యక్షుడు కర్రి సతీష్‌రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జిలకర రామస్వామి, మండల అధ్యక్షుడు తక్కెళ్ల నాగార్జున,హుసేన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

**ఆలేరు, మే 16, ప్రభాతవార్త:**



క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని ఆలేరు ఎంపీపీ గందమల్ల అశోక్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో స్థానిక జెడ్‌పీహెచ్‌ఎస్ హై స్కూల్ ఆవరణంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం వారిలో ఉన్న క్రీడ నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సీఎం కప్ 2023 క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొని క్రీడాకురులు తమ ప్రతిబను నిరూపించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జ్ఞాన ప్రకాష్, తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీఓ సలీం, మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి, వెంకటేస్, కమిషనర్ చక్రవాణి, ఎస్ఐ వెంకటశ్రీను, ఆర్గనైజర్ సెక్రెటరీ పూల నాగయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు మురళి, లింగయ్య, మాదని, జోసఫ్, ప్రభ, లావణ్య, ఆలేటి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**చండూరు,16మే,ప్రభాతవార్త:**



కంటివెలుగును గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని నెర్మట గ్రామ సర్పంచ్ నందికొండ నరసింహారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని నెర్మట గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. 18 సంవత్సరాలు పైబడిన వారు కంటి పరీక్షలు చేయించుకోవాలని ,అవసరమైనవారికి ఉచితంగా మందులు, కళ్లఅద్దాలు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాస్కర్, ఏఎన్ఎంలు సుజాత, సునీత, ఆశ వర్కర్లు, పరమేశ్వరి, గభాగ్యలక్ష్మి, జ్యోతి , లక్ష్మి, గ్రామస్తులు , తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాల్టీలకు మహర్ధశ

**నేరేడుచర్లటౌన్ మే 16 ప్రభాతవార్త**
హుజూర్‌నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నేరేడుచర్ల, హుజూర్‌నగర్‌మున్సిపాల్టీల అభివృద్ధి పనులకు మరో రూ.10కోట్ల నిధులు మంజూరు చేయించారు. మున్సిపల్ అడి మ్రిని స్ట్రేషన్.అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ నిధుల నుండి నేరేడుచర్ల మున్సిపాల్టీకి రూ.5 కోట్లు, హుజూర్‌నగర్ మున్సిపాల్టీకి రూ.5కోట్లు మంజూరు చేస్తూ జివో విడుదల చేశారు. ప్రభుత్వం గతంలో నేరేడుచర్ల మున్సిపాల్టీకి రూ.25కోట్లు, హుజూర్‌నగర్ మున్సిపాల్టీకి రూ.35 కోట్లు మంజూరు చేయగా రహదారుల విస్తరణ పనులు చేపట్టి విద్యుత్ దీపాలు, మురుగుకాలువల నిర్మాణాలు, సిసి రహదారులు, బిటి రహదారులు, డివైడర్లు,వైకుంఠదామాలు, డంపింగ్ యార్డుల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. లే అవుట్‌ల ద్వారా వచ్చిన స్థలాల్లో క్రీడాప్రాంగణాలు, పార్కులు, నర్సరీలు, ప్రకృతివనాలు ఏర్పాటు చేశారు. ఈ పనులకు తోడుగా నియోజకవర్గంలోని రెండు మున్సిపాల్టీల కు ఎమ్మెల్యే సైదిరెడ్డి, మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డిల సహకారంతో నిధులు విడుదల చేయించగా మున్సిపాల్టీ లో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నందున పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పునర్జన్మనిచ్చే సిపిఆర్ అవగాహన అందరికీ అవసరం

*అడవిదేవులపల్లి మే 16 ప్రభాతవార్త*

సిపిఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని గుండెపోటుకు గురైన వ్యక్తికి సిపిఆర్ చేయడం వలన వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చని మండల వైద్యాధికారి డాక్టర్ ఉపేందర్ అన్నారు. గుండె సంబంధిత సమస్యలు ఏర్పడి అపస్మారక స్థితిలోకి వెళ్లిన వారికి సిపిఆర్ ఎలా చేయాలనే అంశాలపై మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలయందు స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి ఉపేందర్ రెవిన్యూశాఖ, పోలీస్‌శాఖ, పంచాయతీరాజ్‌శాఖ,ఐకెపి, ఆరోగ్యశాఖ ఉద్యోగులకు సిపిఆర్‌పై అవగాహన కల్పించి శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగాడాక్టర్ ఉపేందర్ మాట్లాడుతూ గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్‌కు గురైన వ్యక్తిని నేలపై వెల్లకిలా పడుకోబెట్టిరెండు చేతులతో ఛాతీ మధ్యలో బలంగా 30సార్లు ప్రెస్ చేయాలని సూచించారు. సిపిఆర్ చేయడం వలన రక్త సరఫరా ఆగిపోయిన శరీర భాగాలకు తిరిగి రక్తం పంపిణీ అయ్యేలా చేస్తుందని, ఇంతలో మనిషి స్పృహలోకి వస్తా డని తెలిపారు. ప్రతిరోజు నడక మొదలై యోగా, ఆటపాటల ద్వారా జీవనశైలిలో మార్పువస్తే గుండెజబ్బులు, బి పి, షుగర్ వంటి జబ్బులు రాకుండా ఆరోగ్యాన్ని



కాపాడుకోవచ్చున్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ, ఆసక్తి, భాధ్యత, సంకల్పం కలిగి మంచి జీవనశైలితో సంపూర్ణ ఆరోగ్యం సొంతం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఎంపిడివో షరీఫ్, ఎంఆర్‌వో విజయ్, ఆర్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ మట్టయ్య, సిహెచ్‌వో సాహెద్, సత్య నారాయణరెడ్డి, ఆరోగ్య బోదకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లుగీత కార్పొరేషన్ తొలి చైర్మన్‌ను కలిసిన ఏకై పౌండేషన్ చైర్మన్

*తిరుమలగిరి సాగర్, మే 16, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ తొలి చైర్మన్, సీనియర్ జర్నలిస్టు, బీసీ బిడ్డ పల్లె రవికుమార్‌గౌడ్‌ను ఏకే పౌండేషన్ చైర్మన్, బీసీఆర్ రాష్ట్ర నాయకులు కట్టెబోయిన అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లోని తన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అయనను శాలువతో సన్మానించి, డాక్టర్ జయశంకర్ సార్ ఒడవని ముచ్చట పుస్తకాన్ని బహుకరించారు.



# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*మఠంపల్లి మే 16 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మం గళవారం మండలంలోని ఎన్స ి ఎల్ పరిశ్రమ వద్ద చోటు చేసుకుంది. దీనికి సంబంధించి మఠంపల్లి ఎస్ఐ ఇరుగు రవి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చౌటపల్లి గ్రా మానికి చెందిన కొండేటి బా లకృష్ణారెడ్డి(35) నాగార్జున సిమెంట్ పరిశ్రమలో ఎలక్ట్రిషియన్‌గా పని చేస్తూ పరి శ్రమలోనే నివాసం ఉంటున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో వ్యక్తిగత పనుల నిమిత్తం తన సొంత గ్రామమైన చౌటపల్లికి వెళ్లి వస్తుండగామార్గమధ్యంలో ఎన్‌సిఎల్ ఫ్యాక్టరీ సమీపంలో వెనుక నుండి గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో రోడ్డు పక్కనే ఉన్న కంపచెట్లలో పడి తలకు బలమైన గాయం కావడంతో హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుని భార్య లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఒక పాప, ఒక బాబు ఉన్నాడు.రోడ్డు ప్రమాదంలో గ్రామానికి చెందిన వ్యక్తి మృతిచెందటంతో చౌటపల్లిలో విషాదఛాయలు అలుముకునా ్నయి.



# రైతన్నకు అవగాహన సదస్సుకు సైంటిస్ట్‌ను అహ్వానించిన ఏకే పౌండేషన్ చైర్మన్

*హాలియా, ప్రభాతవార్త. మే 16:*

నకిలి విత్తనాలపై త్వరలో నిర్వహించే రైతన్నకి అవగాహన సదస్సుకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ రైస్ రీసెర్చ్ సెంటర్ ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డాక్టర్ పి.రఘురాంరెడ్డిని ఏకే పౌండేషన్ చైర్మన్ కట్టేబోయిన అనిల్‌కుమార్ మంగళవారం హైదరాబాద్‌లో కలిసి అహ్వానించారు. ఈసందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలో ప్రతి వానాకలం, యాసంగిలో సుమారు 10 లక్షల ఎకరాలలో వరి, పత్తి, ఇతర పంటలు సాగు చేస్తున్నారని కానీ నకిలి విత్తనాలు కొనుగోలు చేయడం వల్ల చాలా మంది సన్న, చిన్న,కౌలు రైతులు నష్టపోతున్నారన్నారు. ఏకే పౌండేషన్ అధ్వర్యంలో నకిలి విత్తనాలపై చైతన్నలకు త్వరలో నిర్వహించతలపెట్టిన అవగాహన సదస్సుకు హాజరు కావాలని కోరగా రైతులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు చాలా అవసరం ఉందని చెప్పి కార్యక్రమాలు



చేపడుతున్నందుకు అనిల్‌కుమార్‌ను అభినందించి తప్పకుండా సదస్సుకు హాజరవుతారని తెలియజేసినట్లు పేర్కొన్నారు.

# సబ్సిడీ విత్తనాల పంపిణీ

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వ సరఫరా చేస్తున్న పచ్చి కొట్ట విత్తనాలు (జనుము, జిలుగ) విత్తనాలను రైతులకు నేటి నుండి పంపిణీ చేస్తున్నట్లు మండల వ్యవసాయ శాఖ ఒక ప్రకటనలో తెలిపారు.మండల వ్యవసాయ సహకార సంఘంలో మండల ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కసిరెడ్డి మధుసుధన్ రెడ్డి, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు యానాల అశోక్ రెడ్డి ల ఆధ్వర్యంలో సబ్సిడీ విత్తనాల పంపిణీని ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి తెలిపారు.సబ్సిడి విత్తనాలు పొందడానికి రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతులను తీసకుకురావాలని , ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# పేస్కేల్ జీఓను అమలు చేయాలని వినతి

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేస్తామని ఇచ్చిన జీఓను అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళాలని కోరుతూ నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యకు నియోజకవర్గం మండలాల వీఆర్‌ఏలు రాష్ట్ర జేఏసి పిలుపుమేరకు వినతి పత్రాన్ని మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో అందజేశారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి, కట్టంగూరు, చిట్యాల, రామన్నపేట, నకిరేకల్, కేతేపల్లి మండలాల వీఆర్‌ఏలు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి అండగా నిలిచిన మహేశ్ యాదవ్

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*



ప్రతిభ ఉన్నా ఆర్థికంగా స్థోమత లేక ఫీజులు కట్టలేక సతమతమవుతున్న విద్యార్థినికి అండగా నిలిచారు బింగి మమేశ్ యాదవ్.ఇటీవలి ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన తొండల్‌వాయి గ్రామానికి చెందిన జాల భవాని 412/440 మార్కులు సాధించారు.విషయం తెలుకున్న అదే గ్రామానికి చెందిన బింగి మహేశ్ యాదవ్ వారి నివాసానికి వెళ్ళి అభినందనలు తెలిపారు.భవాని మండల కేంద్రంలోని స్ఫూర్తి కళాశాలలో చదువుతూ ఫీజు కట్టలేని పరిస్థితిని తెలుసుకుని ద్వితీయ సంవత్సరం ఫీజును తానే భరిస్తానని తెలిపి డబ్బులు అందజేశారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బింగి కొండయ్య, ఎలగబోయిన మోహన్, స్టాలిన్, సతీష్, శివ శంకర్, నాగరాజు మరియు కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట శంకుస్థాపన

*నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త*

మండలంలోని మాధవ యడవెల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని సూర్యనగర్ లో నూతనంగా ప్రతిష్ఠించనున్న బొడ్రాయి (నాభిశిల) ప్రతిష్ఠ శంకుస్థాపన మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించారు.అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మాచార్యులు, మణికంఠాచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్, బీరెల్లి జనార్ధన్ రెడ్డి, పైళ్ళ నర్సిరెడ్డి, మధుసుధన్ రెడ్డి, అచ్చిరెడ్డి, భాషబోయిన కిరణ్, మహేందర్ రెడ్డి, దొండ నరేష్, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.



# ఎస్‌డీఎఫ్ నిధులను 3వ వార్డుకే కేటాయించాలి

*హాలియా, ప్రభాతవార్త. మే 16:*



ఎస్‌డీఎఫ్ నిధులతో హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో నిర్మించే సీసీ రోడ్డు, సీసీ డ్రైవ్‌లను నిర్మించాలని వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్ మున్సిపాలిటీ కమీషనర్ వీరారెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. సాగర్ ఉప ఎన్నికల్లో భాగంగా హాలియా మున్సిపాలిటీలో సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలో భాగంగా 3వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులు నుంచి 1008 మీటర్ల సీసీ రోడ్డు, 390 మీటర్ల సీసీ డ్రైవ్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే భగత్ కేటాయించారని కానీ ప్రసుతతం దానికి విరుద్ధంగా దళిత వార్డు అయిన 3వ వార్డుకు కాకుండా వేరే వార్డుకు కేటాయించడానికి ప్రయత్నిస్తున్నారని వినతి పత్రంలో తెలిపారు. 3వ వార్డులోనే ఇట్టి నిధులను సద్వినియోగపరచాలని వినతి పత్రంలో కోరారు.

# మండల స్థాయి క్రీడలను ప్రారంభించిన ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి



**బొమ్మలరామారం ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న క్రీడలను మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ఆవరణలో ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి క్రీడలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రొత్సహిస్తూ వారి నైపుణ్యాన్ని వెలికి తీసే దిశగా కేసీఆర్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మండల స్థాయిలో గెలిచిన వారికి జిల్లా స్థాయిలో మరో మారు క్రీడా పోటీలు ఉంటాయని, అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. క్రీడాకారులు స్నేహపూర్వకంగా పోటీలో పాల్గొని విజయం సాధించాలని, జిల్లా స్థాయిలో మన మండలాన్ని ప్రథమ స్థాయిలోఓ ఉంచుతూ రాష్ట్ర స్థాయి వరకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిత, తహసిల్దార్ పద్మ సుందరి, ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మచ్చ శ్రీనివాస్ గౌడ్, గొడుగు చంద్రమౌళి, ఎంపీఓ మాలిని, ప్రధానోపాధ్యాయులు పెండం నాగార్జున, వ్యాయామ ఉపాధ్యాయులు భాస్కర్, నర్సింహ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం పలు గ్రామాల్లో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డిలు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధమల్ల గ్రామానికి చెందిన నర్సింహులు రూ.32వేలు, బాబులు నాయక్ తండాకు చెందిన కిరీయాకు రూ.42వేలు, పల్లె పహాడ్‌కు చెందిన శ్రీశైలంకు రూ.24,500, వేలుపల్లి గ్రామానికి చెందిన సునీతకు రూ.60వేలు, వీరారెడ్డిపల్లికి చెందిన లక్ష్మికు రూ.60వేలు, శ్రీనివాస్‌పూర్‌కి చెందిన లక్ష్మికు రూ.35వేలు, ధర్మారంకు చెందిన చంద్రయ్య రూ.11,500 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ కొమ్మిరి శెట్టి నర్సింహులు, సర్పంచుల సోక్కుల మోహన్‌రెడ్డి, నాగారం మహేందర్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ నల్ల శ్రీకాంత్, నాయకులు భాస్కర్ నాయక్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో గల మోడల్ స్కూల్ ఆవరణలో మండల స్థాయి ముఖ్యమంత్రి కప్ క్రీడా పోటీలను మంగళవారం ఎంపీప భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, సర్పంచ్ రమావత్ మంజుల నాయక్, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ మానే ఉమాదేవి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలు ప్రారంభం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



ఛీఫ్ మినిస్టర్ కప్ 2023 యువతీ, యువకులకు క్రీడా పోటీలను మంగళవారం స్థానిక మండల పరిషత్ హై స్కూల్‌లో ఎంపీపీ తండా మంగమ్మ శ్రీశైలం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. గ్రామీణ ప్రాంతాలలో యువతీ, యువకులకు క్రీడాపోటీలు నిర్వహించడం హర్షణీయమని అన్నారు. క్రీడా పోటీలకు ప్రభుత్వం దాతలు ముందుకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కే.నరేందర్‌గుప్తా, సర్పంచ్ కే.జే.నగేష్, ఎంపీటీసీ యాసా కవితా ఇంద్రారెడ్డి, ఎంపీడీవో బీ.యాదగిరి, ఎంఈవో బీ.శ్రీధర్, స్థానిక హెచ్ఎం టీ.గోపాల్‌రెడ్డి, పోతిరెడ్డిపల్లి సర్పంచ్ గణగాని మాధవి, ఎస్సై డీ.నాగరాజు, ఆర్ఐ సీ.హెచ్.యాదగిరి, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫాంతో రైతులకు లాభం

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**



వాణిజ్య పంటల సరళితో ఆయిల్‌ఫాం సాగు చేసిన రైతులు అధిక లాభాలు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఆయిల్‌ఫాం తోట పంటలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. ఆయిల్‌ఫాం సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులు ఆయిల్‌ఫాం సాగు చేసే రైతులతో ఆమె మాట్లాడి సాగు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఉద్యానవన అధికారి షేక్ నసీమా, మైక్రో ఇరిగేషన్ అధికారి గణేష్, వాటర్ స్టేట్ ఆఫీసర్ జోష్నా, జెయిన్ కంపెనీ డీసీవో సురేష్, డీలర్ భాస్కర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నోముల

# నేడు టెండర్ కమ్ బహిరంగ వేలం

**నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త**
ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వచ్చే సంవత్సర కాలానికి గాను వివిధ హక్కుల కొరకు టెండర్ కమ్ బహిరంగ వేలం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నవీన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలవారు ఆలయ కార్యాలయంలో సంప్రదించాలని మరిన్ని వివరాలకు 9491000701,9100023701 ల ను సంప్రదించాలని కోరారు.

# ఉచిత గుండె ఆరోగ్య పరీక్షలు

**నార్కట్‌పల్లి, మే 16 , ప్రభాతవార్త**
హైద్రాబాదు కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని వైద్య కళాశాలలో నేడు ఉచిత గుండె హెల్త్ చెకప్ నిర్వహించనున్నట్లు ఆ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥రంగారావు కామినేని గ్రూప్ ఆఫ్ మార్కెటింగ్ జనరల్ మేనేజర్ సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండ ఇసాయంత్రం 5 వరకు కొనసాగే ఈ క్యాంపులో గుండె సంబంధిత పరీక్షలు చేపట్టి తగు వైద్య సలహాలు సూచనలను అందజజేస్తామని వారు తెలిపారు. ప్రతీ ఇక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రిజిస్ట్రేషన్ కొరకు 9491038393 నంబర్‌పై సంప్రదించాలని మార్కెటింగ్ అధికారి కిరణ్ తెలిపారు.

# పిఏసిఎస్ చైర్మన్‌గా రేగట్టె నారాయణరెడ్డి

**నార్కట్‌పల్లి, మే 16 ప్రభాతవార్త**



యల్లారెడ్డిగూడెం పిఏసిఎస్ చైర్మన్‌గా రేగట్టె నారాయణరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత రెండు సంవత్సరాల క్రితం కరోనాతో చైర్మన్ గంట నర్సిరెడ్డి మృతి చెందగా వైస్ చైర్మన్ సారా శంకర్ ఇంచార్జ్‌గా వ్యవహరించారు. కాగా నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య సూచనల మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో నారాయణ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే, నాయకులకు మరియు రైతులకు కృతజ్ఞతలు తెలిపారు నూతన చైర్మన్, రైతుల సమస్యల పరిష్కారానికి పూర్తి కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం, చెర్వుగట్టు సర్పంచ్‌లు మేడి పుష్పలత శంకర్, మల్ల బాలకృష్ణ, పిఏసిఎస్ డైరెక్టర్లు, స్థానికులు బత్తుల అనంతరెడ్డి, వెంకట్ రెడ్డి, సిబ్బంది, రైతులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో రిటైర్డ్ ఎఎస్ఐ మృతి

**మిర్యాలగూడ క్రైం, మే 16 ప్రభాతవార్త**



మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకు చెందిన రిటైర్డ్ ఎఎస్ఐ పోక్కుల నాగేశ్వర్‌రావు గుండెపోటుకు గురై మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో గతంలో ట్రాఫిక్ ఎఎస్ఐ నాగేశ్వర్‌రావు పనిచేశారు. అయనకు భార్య, కుమార్తె, కుమారుడులున్నారు. అయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**వలిగొండ ప్రభాతవార్త:**
యువతకు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సర్పంచ్ బోళ్ల లలితా శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సిఎం కప్ క్రీడోత్సవాలను వారు ప్రారంభించి మాట్లాడుతూ.. క్రీడల వల్ల యువతకు మానసిక ఉల్లాసం పెంపొందుతుందని, క్రీడలలో గెలుపు, ఓటమిలు సహజం అని, ప్రతి క్రీడాకారుడు గెలుపొందడానికి కృషి చేయాలని అన్నారు. క్రీడల్లో కబడ్డీ 8 జట్లు, వాలీబాల్ 8 జట్టు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడల కన్వీనర్ ఎంపీడీఓ గీతారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ప్రశాంత్‌రెడ్డి, ఎంపిటిసి కుందారపు యశోధా, కొమురయ్య, వైద్యాధికారి జ్యోతి, కృష్ణారెడ్డి, నిరంజన్, వలి, ఉపాధ్యాయులు చండీదాస్, స్వామీరాజ్, మల్లేశం, మమత, జయరాని, మాధవి తదితరులు పాల్గొన్నారు.



# యువ జాతరగా సీఎంకప్ క్రీడా పోటీలు

## -18వేల గ్రామీణ క్రీడా ప్రాంగణాలు, 75 నియోజకవర్గాల్లో మైదానాలు నిర్మాణం

భువనగిరి ప్రభాతవార్త:

సీఎం కేసీఆర్ పాలనా చర్యల ఫలితంగా దశాబ్దకాలంలోపే తెలంగాణ నైపుణ్యాల నేలగా మారిపోయిందని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ అన్నారు. మంగళవారం భువనగిరి మండల కేంద్రంలో జరిగిన సీఎం కప్ 2023 క్రీడా సంబురాలకు సాట్స్ చైర్మన్ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. స్థానిక శాసనసభ్యుడు పైళ్ల శేఖర్‌తో కలిసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డితో కలిసి కాసేపు వాలీబాల్, కబడ్డీ ఆడి క్రీడా కారులను ప్రోత్సమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం కప్ 2023 క్రీడా పోటీలు యువ జాతర్లుగా మారాయని ఆనందం వ్యక్తం చేశారు. కేసీఆర్ ప్రభుత్వ ప్రోత్సాహం వల్ల ప్రణీత్, నిఖిత్, త్రిష, శ్రీజ తదితర ఎందరో యువ క్రీడా కారులు ప్రపపంచ విజేతులగా రాణిస్తున్నారని అన్నారు. విలువైన ఇళ్ళ స్థలాలు ఇచ్చి సీఎం కేసీఆర్ ప్రోత్సాహం అందిస్తున్నారని వివరించారు. క్రీడలు వర్ధిలాలనే లక్ష్యంతోనే 17 వేల గ్రామీణ క్రీడా ప్రాంగణాలను సీఎం కేసీఆర్ నిర్మించారు. యువతే కేర్ టేకర్‌లలా వాటిని సంరక్షించుకొని, నిత్యం ఆటలతో కళకళలాడేలా చూసుకోవాలన్నారు. ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కప్‌ను చేజిక్కించుకొని భువనగిరి యువత తమ సత్తా చాటాలని ఆకాంక్షించారు.



యువత జీవితంలో క్రీడలు కీలకమైనవని, ఆరోగ్యంతోపాటు గుర్తింపు కూడా క్రీడలతో వస్తుందని వివరించారు. భువనగిరి క్రీడాలకు అడ్డా అని, అదే స్ఫూర్తితో ఆడాలని యువతకు ఎంఎల్ఏ పైళ్ల శేఖర్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఏనాబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, నరాల వెంకటస్వామి యాదవ్, జడ్పీటీసి సుబ్బురు వీరు మల్లయ్య, జెడ్పీటిసి సిహెచ్.కృష్ణరెడ్డి, వైఎస్ ఎంపీపీ సంజీవరెడ్డి, ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, ఎంపీఓ అనురాధ, నాయకులు శిరబోయిన వెంకటేష్ యాదవ్, ఎంపిటిసి రాంపల్లి కృష్ణ, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, క్రీడా అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# వంగపల్లి క్లస్టర్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో వంగపల్లి క్లస్టర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు తెలంగాణ ఎలాంటి పరిస్థితుల్లో ఉంది, తెలంగాణ సాధించుకున్న తర్వాత తెలంగాణ ఎంత అభివృద్ధి చెందింది. ఈ విషయంపై ప్రజలకు వివరిస్తూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా చూడడానికి కేసీఆర్ ఎలా కృషి చేస్తున్నాడు అనే విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా చెప్పారు. అలాగే టిఆర్ఎస్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల గురించి ప్రజలకు, కార్యకర్తలకు పూర్తిగా వివరించి ప్రతి గడపగడపకు ప్రతి కార్యకర్త వెళ్లి ప్రజలకు కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాల గురించి వివరిస్తూ మళ్లీ తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి ఒక్కరూ ఒక సైనికులగా పనిచేసి ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపు సాధించే విధంగా తోడ్పడాలని కోరారు. వంగపల్లి క్లస్టర్ మీటింగ్‌లో ముఖ్య నాయకులు, సర్పంచులు, జెడ్పీటిసి, పార్టీ మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గంలో గత రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రతి ఒక్కరు మరోసారి



అధిక మెజారిటితో ఓట్లు వేసి గెలిపించుకుని మంత్రి స్థాయిలో చూడాలని ప్రతి కార్యకర్త కోరుకుంటున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత, డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, జట్పీటిసి తోటకురి అనురాధ బీరప్ప, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడుల కరే వెంకటయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, మిట్ట వెంకటయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడోత్సవాలు ప్రారంభం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

గ్రామీణ యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ పోటీలను ప్రవేశపెట్టారని, సీఎం కప్ మండల క్రీడోత్సవాల చైర్మన్ ఎంపీపీ అంజయ్యమ్మయ, జడ్పీటిసి శ్రీరాముల జ్యోతి అయోధ్య, కన్వీనర్ ఎంపీడీఓ చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పట్టణ, మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. పేద విద్యార్థులు, యువతి, యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను విద్యతోపాటు క్రీడలపైన దృష్టి సారించేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం కలిగి, యువతి, యువకుల్లో క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్



కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ బిక్షమయ్య గౌడ్, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, ఎంపీఓ ప్రేమలత, పీఈటీలు ఉష, నరేష్, నరేందర్, పంచాయతీ కార్యదర్శులు, పలు గ్రామాల సర్పంచులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన సీఎం కప్ క్రీడా పోటీలు

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:

భూదాన్ పోచంపల్లి మండలంలో సీఎం కప్ 2023కి సంబంధించిన మండల స్థాయి క్రీడా పోటీలను మంగళవారం మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి ఎంపీపీ భూదాన్ పోచంపల్లి చేతుల మీదుగా జెడ్పీటిసి కోట పుష్పాలత రెడ్డి, వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పోచంపల్లి మున్సిపల్ చైరనఓమన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ బి.లింగాస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కే.భూపాల్‌రెడ్డి సహాకారంతో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఈ క్రీడాల్లో గెలుపొందిన టీమ్‌లకు



బహుమతి ప్రకటించడం జరిగింది. మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో ఘనంగా సామూహిక కుంకుమార్చన

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శ్రీ సర్వశక్తి స్వరూపిణి మాత ఆలయంలో మంగలవారం దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం మేలుకొలుపు, స్థాపిత దేవత పూజలు, నవ శక్తి చండీ హోమం, నీరాజన సేవ, తీర్థప్రసాదాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు శ్రీ మద్భగవద్గీత పారాయణ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు తొలిచుక్క మాధవి శ్యామ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉచిత యోగ శిక్షణ శిభిరాన్ని సద్వినియోగం చేసుకోండి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



జిల్లా యువజన, క్రీడల కార్యాలయం యాదాద్రి భువనగిరి జిల్లా వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో ఉచిత వేసవి యోగ శిక్షణ శిబిరాన్ని బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సీత భాస్కర్, యోగా ట్రైనర్ కొయ్యడ సంధ్యలచే ప్రారంభించారు. ఈ సందర్భంగా కొయ్యడ సంధ్య మాట్లాడుతూ.. ఈ అవకాశాన్ని 18 సంవత్సరాలులోపు బాల బాలికలు వినియోగించుకొని, శారీర మానస దృఢత్వం పెంపొందించుకోవడమే కాకుండా జిల్లా ప్రభుత్వ కార్యాలయం నుండి సర్టిఫికెట్లు పొందగలరని యోగా ట్రైనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

# 280వ రోజుకు చేరుకున్న రఘునాధపురం దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం 280వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజాల సమక్షంలో మహిళలు, యువకులు, పెద్దలు ఉపాసర్పంచ్ గంజిపాండు చల్లురిచిన్న పోచయ్య, కలకుట్ల కొమురయ్య, కొండం నర్సింహులు, కొమ్మగాని శాంతయ్య, కటకం నగేష్, గోలి కిరణ్, ఎలగందలు శ్రీనివాస్, బీర్రు వెంకటేశం, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల నరహరి, కుందనపల్లి రాజు, గణపురం నర్సింహులు, లెల్లెపాటి పాపిరెడ్డి, యాదగిరి, ఎండి.హుసేన్, ముసులోజు సుదకర్, కొన్నే యాదగిరి, కిసరి నరేందర్, కలకుట్ల వెంకటేశం, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం, కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఎసి నాయకులు పాల్గొన్నారు.

# రాజాపేటలో డెంగ్యూ నివారణ దినోత్సవ ర్యాలీ

రాజాపేట ప్రభాతవార్త:

నేషనల్ డెండ్యూడే సందర్భంగా మంగళవారం రాజాపేటలో పిహెచ్‌సి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ భరత్ మాట్లాడుతూ.. ప్లేవీ వైరస్లు ఆడ ఈడిస్ ఈజిప్టై దోమ కుట్టడం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా ఎంపీపీ గోపగాని బాలమని, తహసిల్దారు పొదిల రవికుమార్, జెడ్పిటిసి గోపాల్ గౌడ్‌ల ఆధ్వర్యంలో రాజాపేట పీహెచ్‌సీ నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్యా కేంద్రం డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ.. కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చారు. డెంగ్యూకి కారణమయ్యే వైరస్లు ఆడ ఈడిస్ ఈజిప్టై దోమ కుట్టడం ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని, జ్వరం తగ్గుతున్నప్పుడే రక్తపోటు, ప్లేట్లెట్లు పడిపోతుంటాయని, జ్వరం తగ్గిందని అలసత్వం ప్రదర్శించరాదని, జ్వరంలో అందరికీ ప్లేట్లేట్లు ఎక్కించాల్సి న అవసరం లేదని, ప్లేట్ లెట్లు 50 వేల కన్న పడిపోతే ఆసుపత్రిలో చేర్చాలని, ఒకవేళ ప్లేట్లేట్లు 20 వేల కన్నా తగ్గి, రక్తస్రావ లక్షణాలు కనిపిస్తుంటే బయటి నుంచి ప్లేట్లేట్లు ఎక్కించాల్సి వస్తుందని వివరించారు. ఇనిటియల్ ఫేస్ లక్షణాలు తీవ్ర జ్వరం, భరించలేనంత తలనొప్పి, ఒళ్ళు, కీళ్ళ నొప్పులు, కళ్లవెనకాల నుంచి నొప్పి, కళ్లు ఎర్ర బడొచ్చు, వాంతి, వికారం, చర్మం మీద ఎర్రటి దద్దులు, దురద



కూడా ఉండచ్చు, దద్దులు సాధారణంగా ఛాతీ మీద మొదలై చేతులు కాళ్లు, ముఖానికి వ్యాపిస్తుందని తెలియజేశారు. లాస్ట్ ఫేస్ లక్షణాలు చిగుళ్ల వంటి భాగాల నుంచి రక్తం రావటం, చర్మం మీద ఎర్రటి మచ్చలు, పొట్ట ఉబ్బటం, పొట్టలో నొప్పి, ఆయాసం, రక్తపోటు పడిపోవటం, వాంతులు, కాళ్ళు చేతులు చల్లబడటం వంటి లక్షణాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ భరత్‌కుమార్, స్టాఫ్ నర్స్ సృజన, లాబ్ టెక్నీషియన్ శ్రీకాంత్, ఫార్మసిస్ట్ జానకిరాములు, ఏఎన్ఎం అనిత, ఆశ కృష్ణ, నీల తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన చెడదీపు పురుషోత్తం కుటుంబానికి సామాజిక కార్యకర్త జెల్ల పరమేష్ గౌడ్ మంగళవారం రూ.5వేలు నగదు సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెల్ల పరమేష్ యువసేన అధ్యక్షులు వినయ్, రాజు, గణేష్, కనకయ్య, పవన్, రాజు, భవీన్, శ్రీరాములు, నగేష్, ఉప్పలయ్య, మచ్చేందర్, కర్ణాకర్, మనోహర్, రఫీ, రాజు, సందీప్, అశోక్, వెంకటేష్, నాగరాజు, ప్రసాద్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పురుషోత్తం కుటుంబాన్ని పరామర్శించారు.

## మంటలు చుట్టుముట్టి వృద్ధుడు దుర్మరణం

గరిడేపల్లి, మే 16 ప్రభాతవార్త

మంటలు ఆర్పేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు ఆ మంటల్లోనే పడి ఒక వృద్ధుడు మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామ శివారులో మంగళ వారం చోటుచేసుకుంది. గరిడేపల్లి ఎస్ ఐ వెంకటరెడ్డి అందించిన వివరాల ప్రకారం అప్పన్నపేట గ్రామానికి చెందిన గోళ్ల గంగయ్య(60) అనే వృద్ధుడు మంగళవా రం నంద్యాల శేషిరెడ్డి పొలం సమీపంలో ఉపాధి పనులు చేసేందుకు వెళ్లాడు. ఆసమయంలో కొంత దూరాన మంటలు వ్యాపిస్తుండగా అక్కడే తన పొలం ఉండ టంతో పొలంలోని వాటర్ పైపులైన్‌కు మంటలు అంటుకుంటాయని అక్కడికి వెళ్లి పక్కనే ఉన్న చెట్ల కొమ్మలతో మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తుండగా మంటలు చుట్టుముట్టి ఆ మంటలలో కాలి చనిపోయాడని చనిపోయిన గంగయ్య భార్య వీరమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటరె డ్డి తెలిపారు. మృతునికి ఒక కుమారుడు ఉన్నాడు.

## వెంకటమ్మ మృతి బాధాకరం

చింతపల్లి,16మే,ప్రభాతవార్త:



నరసర్లపెల్లి గ్రామానికి చెందిన మల్గం వెంకటమ్మ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి అధ్యక్షులు ,కృష్టరాయినిపల్లి సర్పంచ్ దొంతం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం నరసర్లపల్లి గ్రామంలో వెంకటమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధ్యైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ సుమతిరెడ్డి బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొడ్డుపల్లి పరమేష్; చింతపల్లి సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కుమార్, విష్ణు,భీమయ్య, శేఖర్, తదితరులు ఉన్నారు.

## కల్యాణ లక్ష్మీ చెక్కుల అందజేత

చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త



పేద ప్రజల సంక్షేమం కోసం సిఎం కేసిఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు చెందిన కల్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకాల కింద మంజూరు అయిన లబి ్దదారులకు మంగళవారం దామెర గ్రామంలోని ఫంక్షన్ హాల్‌లో లబి ్దదారులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణ లక్ష్మీ పథకం పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నారాయణపురం ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ చైర్మన్లు చింలత దామోదర్‌రెడ్డి, జక్కిడి జంగారెడ్డి, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## డ్రైనేజి కాలువ పనులను నాణ్యతా ప్రమాణాలను చేపట్టాలి

చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీలో నెలకొన్న ప్రధాన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీలోని 12వ వార్డులో చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆయన సందర్శించి పరిశీలించారు. కాలనీ వాసులతో కలిసి విస్తృతంగా పర్యటించి నెలకొన్న సమస్యలు, చేపడుతున్న పనులను తెలుసుకున్నారు. డ్రైనేజి కాలువ పనులను సందర్శించి పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలను పాటించి యుద్ద పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, నాయకులు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, వీసం చంద్రారెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, బొడ్డు సంజీవరెడ్డి, ముత్యాల హన్మంతరెడ్డి, సందగళ్ల నాగరాజు, సుంచు రాజు, సుభాష్‌చారి కాలనీ వాసులు తదితరులున్నారు.



## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విఫ్

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సీఎం కప్ క్రీడలను ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీతామహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ..పేద విద్యార్థులు, యువతి, యువకుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాలను విద్యతోపాటు క్రీడలపైన దృష్టి సారించేలా చూడాలని సూచించారు. గ్రామాల్లో స్నేహపూర్వక వాతావరణం కలిగి, యువతి, యువకుల్లో క్రీడల్లో రాణించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ క్రీడా పోటీలు ఏర్పాటు చేశారని తెలిపారు. కబడ్డీ, వాలీబాల్, ఖో ఖో క్రీడలు నిర్వహిస్తారని తెలిపారు.

## ఎమ్మెల్యే కూసుకుంట్ల సర్వేల్‌లో సిఎం కప్ క్రీడా పోటీలు



సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం సర్వేల్ గ్రామంలో నిర్వహించిన మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడాకారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీయడం కోసం ఈ పోటీలు ఎంతగానో దోహదపడుతాయన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనపర్చిన వారిని జిల్లా స్థాయికి, జిల్లా స్థాయిలో ప్రతిభ కనపర్చిన వారికి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి, జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశంగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులున్నారు.

## పారదర్శకంగా తప్పులు లేని ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి: అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** భారత ఎన్నికల సంఘాల ఆదేశాలననుసరించి పారదర్శకంగా తప్పులు లేని ఓటర్ జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం అధనపు కలెక్టర్ భాస్కర్‌రావు రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో నమోదు మార్పులు, చేర్పులు, సవరణల పై వచ్చిన దరఖాస్తులపై బిఎల్‌ఓలు డోర్‌టుడోర్ వెళ్ళి విచారణ నిర్వహిస్తున్నట్లు అధనపు కలెక్టర్ వారికి వివరించారు. మే 10నాటికి వచ్చిన ఫారం 6,7,8 దరఖాస్తుల వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఎన్నికల నమోదు అధికారి లేదా జిల్లా ఎన్నికల అధికారికి తెలుపాలని అన్నారు. ప్రతి వారం ఓటర్ జాబితా తయారీపై రాజకీయ పార్టీల సమావేశంలో నాలుగవ వారం సమావేశం నిర్వహించినట్లు, ఇప్పటికి 3వారంలు సమావేశం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఒక నెంబర్‌లో ఆరుగురు లేదా ఆరుగురి కంటే ఎక్కువ ఓటర్‌లు ఉంటే బిఎల్‌ఓలు ఇంటికి వెళ్ళి ఫారం 8ద్వారా సవరణలు చేస్తున్నట్లు తెలిపారు. జూన్ ఒకటి తేది నుండి ఈవియంల మొదటి స్థాయి తనిఖీ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల డి.టి.విజయ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్‌నాయక్, పిచ్చయ్య (బి.జె.పి.) సత్యనారాయణ (టి.డి.పి.) తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, కాంగ్రెస్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



విలేకరులతో మాట్లాడుతున్న గుత్తా సుఖేందర్‌రెడ్డి

**నల్లగొండ టౌన్, మే 16 ప్రభాతవార్త :** మతోన్మాద బిజెపికి, దిక్కు దివానా లేని కాంగ్రెస్ పార్టీల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కర్ణాటకలో చిత్తుగా ఓడినా బిజెపి వాళ్లకు ఇంకా బుద్ది రావడం లేదన్నారు. తెలంగాణలో అస్సాం ముఖ్యమంత్రి బిశ్వంత్ శర్మ చేసిన వ్యాఖ్యలు సరైనవి కాదన్నారు. మత కల్లోలాలు లేపి ఎలాగైనా అధికారంలోకి రావాలన్నదే బిజెపి పార్టీ కుట్రలు చేస్తుందన్నారు. కాంగ్రెస్ నాయకులకు కూడా రాష్ట్రంలో ఇంకా బుద్ధి రావడం లేదని, కర్ణాటక ఎన్నికల ఫలితాలు వచ్చి నాలుగు రోజులైనా ఇంకా కర్ణాటనలో సీఎంను నిర్ణయించే స్వేచ్ఛ ఆ పార్టీ నాయకులలో లేదని పేర్కొన్నారు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీ దేశానికి ఎలా నాయకత్వం వహిసు_ందో అనేది ప్రజలు ఆలోచన చేయాలన్నారు. కర్ణాటక ఎన్నికల తరువాత తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు ఊహాల్లో తేలియాడుతున్నారని, తెలంగాణలో కాంగ్రెస్, బిజెపి పార్టీల పప్పులు ఉడకవన్నారు. ఇక్కడ ముఖ్యమంత్రి కెసిఆర్ వెంటే యావత్ తెలంగాణ సమాజం నడుస్తుందన్నారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ కల్లోలం చూస్తేనే ఉన్నాం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాయకులే తిరుగుబాటు చేసి రాజకీయ అస్థిరత్వం తెచ్చారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కెసిఆర్ నాయకత్వమే శరణ్యమన్నారు. కర్ణాటకలో బిజెపికి ప్రజలు సరైన బుద్ధి చెప్పారన్నారు. అంతర్గత విభేదాలతో నానాటికి కాంగ్రెస్ పార్టీ కునారిల్లిపోతుందని, కెసిఆర్ నాయకత్వంలో దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.

## నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలి: మంత్రి నిరంజన్‌రెడ్డి



**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** తెలంగాణ రాష్ట్రంలో నకిలీ విత్తనాల చెలామణిని ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్. నిరంజన్‌రెడ్డి సంబంధిత అధికారులకు పోలీసు శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్లు ఎస్పీలు, వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర డిజిపి అంజనీకుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నందున రాష్ట్రానికి నకిలీ విత్తన రహిత రాష్ట్రంగా చేయుటకు, ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలో నకిలి విత్తనాలు చెలామని కాకుండా ఉక్కుపాదంతో అణిచివేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి సూచించారు. రైతాంగ ప్రయోజనాలను కాపాడటమే పరమావధిగా అంకితభావంతో కృషి చేయాలని హితువు పలికారు. వానాకాలం సాగుకు సంబంధించి సుమారు 18లక్షల హెక్టార్లు విస్తీర్ణంలో పంటల సాఉకు అవసరమైన ఎరువులు, విత్తనాల కొరత తలెత్తకుండా రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికబద్దంగా వ్యవహరించాలని సూచించారు. అదే సమయంలో నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా చూడాల్సిన గురుతర భాద్యతను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా ప్రైవేట్ కంపెనీల ద్వారా మార్కెట్‌లో చెలామణి అయ్యే అన్ని రకాల విత్తనాలను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడా కూడా నకిలీ విత్తనాలు అనే పదం వినిపించకూడదని ఈ విషయంలో ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తున్నందున ఎంతో అప్రమత్తతో విధులు నిర్వర్తించాలని అన్నారు. దేశ వ్యాప్తంగా అవసరమైన విత్తనాలలో అరవై శాతం విత్తనాలను తెలంగాణ రాష్ట్రమే సమకూరుస్తుందని, ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాల బెడద లేకుండా పకడ్బంధీగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా బెడద లేకుండా పకడ్బంధీగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. ఆంధ్ర, గుజరాత్ తదితర ప్రాంతాల నుండి నకిలీ సీడ్ మన రాష్ట్రంలోకి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ మేరకు మార్పు రాని పక్షంలో నిబంధనలను అనుసరిస్తూ చర్యలు చేపట్టాలన్నారు. కాగా, పోలీస్ శాఖ అధికారులతో కూడిన టాస్క్‌ఫోర్స్ బృందాలు సరిహద్దు ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగిస్తూ విరివిగా తనిఖీలు నిర్వహించాలని డిజిపి అంజనీకుమార్ సూచించారు. గతేడాది సమర్ధవంతంగా విధులు నిర్వర్తించి నకిలీ విత్తనాల బెడద లేకుండా కట్టడి చేశారని, ప్రస్తుతం కూడా అదే స్ఫూర్తితో పని చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ నకిలీ,నాసిరకం విత్తనాలతో రైతులు నష్టపోకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నట్లు జిల్లాలో నకిలీ విత్తనాలు చెలామణి కాకుండా కఠిన చర్యలు చేపడుతామని అన్నారు. ఆంధ్రరాష్ట్రంతో సరిహద్దు ఉన్నందున నకిలీ విత్తనాలను అరికట్టడంలో వ్యవసాయ శాఖ అధికారులు పోలీసుశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో నకిలీ విత్తనాలు లేకుండా చేస్తామని తెలిపారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాలను చెలామణి కాకుండా అరికట్టడంలో చేపట్టవలసిన చర్యలు గురించి వివరించి ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, టాస్క్‌ఫోర్స్ బృందాలు ప్రతిరోజు తనిఖీలు నిర్వహించి కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండే విధంగా మనందరం కృషి చేయాలని సూచించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో ఎస్.పి అపూర్వరావు, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ ఖుష్బూగుప్తా, జిల్లా వ్యసాయ శాఖ అధికారి సుచరిత, వ్యవసాయ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం దుబారా ఖర్చుతోనే రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పెండింగ్

### ఆశించిన తెలంగాణ అభివృద్ధి కోసం మరో పోరాటం

### టీజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం



మాట్లాడుతున్న టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరాం

**నల్లగొండ టౌన్, మే 16 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం చేసిన దుబారా ఖర్చుతోనే తెలంగాణ రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ పెండింగ్‌లో పడ్డాయని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్లీనరీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్రట ంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చూస్తే చాలు పాలన ఏ విధంగా ఉందో అర్ధమవుతుందన్నారు. ధాన్యం కొనుగోలు చేయాల్సిన భాద్యత వ్యవసాయాధికారులదని, కానీ మిల్లర్లు వారికి ఇష్టం ఉన్న రీతిలో కొనుగోలుతో దోపిడీ జరుగుతుందన్నారు. దోపిడీదారులకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వం, రాష్ట్రంలోని అన్ని వర్గాలను నిర్లక్ష్యం చేసిందని, దోపిడిదారులకు కొమ్ముకాసే ప్రభుత్వానికి పాలించే హక్కు లేదన్నారు. పంచాయితీ కార్యదర్శుల విషయంలో మా త్రం తీవ్ర నిర్లక్ష్యం చేశారని, రెగ్యులరైజ్ చేయాలని అడిగితే పాలేరులపై భూస్వాముల పెత్తనం మాదిరిగా ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల అందిరి పోరాటం. యువతీ యువకుల బలిదానాల వల్ల ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అన్యాయం జరగడం శోచనీయమన్నారు. ప్రభుత ్వం, ప్రజాప్రతినిధుల కమీషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని ఇలాంటి ప్రభుత్వం పోవాలి. ప్రజల సంక్షేమం కోసం ఒక లక్ష్యం కోసం పనిచేసే వారు రావాలన్నారు. ఆశించిన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం మరో పోరాటం చేయాలన్నారు. మూడవ ప్లీనరీ సూర్యాపేటలో ఏర్పాటు చేస్తున్నామని, జూన్ 4వ తేదీన జరిగే ప్లీనరీ సమావేశానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలన్నారు. ఏప్రిల్ చివరి వారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోలును నేటి వరకు వేగవంతం చేయలేదన్నారు. వర్షాలకు ధాన్యం కొట్టుకుపోతే రైతులు విలవిలలాడారని, ధాన్యం కొనుగోలు చేయాల్సిన భాద్యత ప్రభుత్వానిదేనన్నారు. ప్రజలు కేంద్రంగా గల రాజకీయాలు రావాలని, ప్రజా సంక్షేమం మీ లక్ష్యంగా పని చేసే ప్రభుత్వాలను ప్రజలు ఎన్నుకోవాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మారబోయిన శ్రీధర్, నాయకులు పులి పాపయ్య, పాపిరెడ్డి, ధీరావత్ వీరానాయక్, వంగాల వెంకట్‌రెడ్డి, శివ, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో చలివేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్







**భువనగిరి, ప్రభాతవార్త :** సమీకృత కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. కలెక్టరేట్‌లోని వివిధ కార్యాలయాలకు జిల్లా వ్యాప్తంగా పనుల నిమిత్తం వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిర్వాహకులు ఎప్పటికప్పుడు నాణ్యమైన నీటిని ఉపయోగించి చల్లగా ఉండేటట్లుగా చూసి ప్రజల దాహార్తిని తీర్చాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ డీఆర్‌డీవో నాగిరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.